# క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుట

రెండవ పాఠము

## క్రమబద్ధతలో సాంకేతిక పదాలు

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ..... 1

ధోరణి ..... 1

- నిర్వచనము ..... 2
- పదములు మరియు భావనలు ..... 2
  - సాధారణ భాష ..... 3
  - లేఖన భాష ..... 4
- అవసరత ..... 8
  - అనేక పదములు — ఒక భావన ..... 8
  - ఒకే పదము — అనేక భావనలు ..... 9
- స్థానము ..... 10

నిర్మాణము ..... 12

- బైబిలు పదాలు ..... 13
  - ఒక పదమును ఉద్ఘాటించుట ..... 13
  - ఒక భావనను ఉద్ఘాటించుట ..... 14
  - క్రొత్త అర్థాలను సృష్టించుట ..... 15
- బైబిలేతర భాష ..... 16
  - సాధరణ అంత్యప్రత్యయము ..... 16
  - తాత్విక అంత్యప్రత్యయము ..... 17
  - మిళిత అంత్యప్రత్యయము ..... 19

విలువలు మరియు ప్రమాదాలు ..... 20

- క్రైస్తవ జీవనము ..... 21
  - మెరుగుపరచుట ..... 21
  - అవరోధము ..... 22
- సమాజములో పాలుపంపులు ..... 23
  - మెరుగుపరచుట ..... 24
  - అవరోధము ..... 25
- లేఖన వివరణ ..... 25
  - మెరుగుపరచుట ..... 27
  - అవరోధము ..... 28

ముగింపు ..... 29





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుట

రెండవ పాఠము

క్రమబద్ధతలో సాంకేతిక పదాలు

## ఉపోద్ఘాతము

దాదాపు ప్రతి వృత్తిలో ఉన్న ప్రజలు, ప్రతి విధమైన ఉద్యోగములోనున్న కార్మికులు, ఇతరులతో మాట్లాడుటకు తమ సొంత పద్ధతులను ఏర్పాటు చేసుకొను విషయమును మీరు ఎప్పుడైనా గమనించారా? వాటి అర్థములు ఇతరులు అర్థము చేసుకొనకపోయినప్పటికీ కూడా వారికి విశేషముగా అనిపించు పదములు మరియు పదసమూహములను వారు అభివృద్ధి చేస్తారు. వైద్యులు, న్యాయవాదులు, కారులు బాగుచేయువారు, రైతులు, నిర్మాణకులు – ఏ ఉద్యోగమైనా సరే; ఇతరులతో మాట్లాడుటకు ప్రత్యేకమైన, కొన్నిసార్లు సాంకేతికమైన పద్ధతులను కూడా అభివృద్ధి చేసుకుంటాము.

అనేక విధాలుగా, క్రమబద్ధ వేదాంతశాస్త్రములో కూడా ఇలాగే ఉంటుంది. క్రమబద్ధ వేదాంతపండితులు తమ వేదాంతమును ప్రత్యేక పదములతో నిర్మిస్తారు. ఒకరితోనొకరు సంభాషించుకొనుటకు సాంకేతిక పదముల ద్వారా తమ సొంత మార్గములను ఏర్పాటు చేసుకుంటారు.

*క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుట* అను మన పాఠముల క్రమములో ఇది రెండవ పాఠం, మరియు దీనిలో ప్రొటెస్టెంట్లు క్రమబద్ధ వేదాంతశాస్త్రమును ఎలా నిర్మిస్తారు అను విషయమును మనము చూస్తున్నాము. మనము ఈ పాఠమునకు, "క్రమబద్ధతలో సాంకేతిక పదములు" అను శీర్షికనిచ్చాము, మరియు తమ పనిని నెరవేర్చుటలో క్రమబద్ధ వేదాంతపండితులుకు సహాయపడిన కొన్ని ప్రత్యేక పదములను మరియు పదసమూహములను ఈ పాఠములో మనము వివరించుదము.

మన పాఠము మూడు ప్రధాన భాగములుగా విభజించబడుతుంది. మొదటిగా, క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని సాంకేతిక పదముల యెడల ఒక సాధారణ *ధోరణిని* చూద్దాము; అవి ఏవి మరియు క్రమబద్ధతలో వాటి స్థానమేమిటి. రెండవదిగా, సాంకేతిక పదముల యొక్క *నిర్మాణమును* అన్వేషించుదము; విషయాలను తెలియజేయుటలో క్రమబద్ధీకులు ప్రత్యేక మార్గములను ఎలా అభివృద్ధిపరచుకున్నారు. మరియు మూడవదిగా, క్రమబద్ధతలోని సాంకేతిక పదముల యొక్క *విలువలను మరియు ప్రమాదములను* చూద్దాము, క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుటలోగల మన ప్రయత్నములను మెరుగుపరచు మరియు అవరోధించు మార్గములను చూద్దాము. సాంకేతిక పదముల యెడల ప్రాథమిక ధోరణితో ఆరంభించుదము.

## ధోరణి

ఈ అంశముపై విశాలమైన దృక్పథమును పొందేందుకు, నాలుగు విషయాలను చూద్దాము. మొదటిగా, సాంకేతిక పదములు యొక్క అర్థమేమిటో నిర్వచించుదము. రెండవదిగా, వేదాంత పదములు మరియు వేదాంత అంశముల మధ్య సంబంధమును వివరించుదము. మూడవదిగా, క్రమబద్ధతలో సాంకేతిక పదాలను ఉపయోగించుటలోగల అవసరతపై దృష్టి పెట్టుదము. మరియు నాల్గవదిగా, క్రమబద్ధ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వేదాంతశాస్త్రమును నిర్మించు ప్రక్రియలో సాంకేతిక పదముల యొక్క స్థానమును వివరించుదము. మొదటిగా సాంకేతిక పదముల అర్థమును వివరించుదము.

## నిర్వచనము

క్రమబద్ధ వేదాంతమును మనము మొదటిగా చదువునప్పుడు, క్రమబద్ధ వేదాంతపండితుల యొక్క భాషను ఖచ్చితముగా నేర్చుకోవాలనేది వెంటనే మనకు స్పష్టమౌతుంది. మనము సాధారణముగా ఉపయోగించని పదములు మరియు పదసమూహములను క్రమబద్ధీకులు తరచు ఉపయోగిస్తుంటారు. మరియు అనుదిన జీవితములో ఉపయోగించే పదములను ఉపయోగించినప్పటికీ కూడా, వాటిని అసాధారణ విధాలుగానే ఉపయోగిస్తారు. విషయాలను తెలియజేసే ఈ ప్రత్యేక విధానములను చాలాసార్లు "వేదాంత సాంకేతిక పదాలు" అని పిలుస్తారు. మన ఉద్దేశాల కొరకు, వేదాంత సాంకేతిక పదములను "వేదాంతశాస్త్రములో ప్రత్యేక అర్థములను కలిగిన పదములు మరియు పదసమూహములు" అని నిర్వచించుదము.

కొన్నిసార్లు, క్రమబద్ధ వేదాంతపండితులు ఒక విషయం నుండి మరొకదానిని వ్యత్యాసముగా చూపించుటకు సాంకేతిక పదములను ఉపయోగిస్తుంటారు. ఉదాహరణకు, "దేవుని గూర్చిన వేదాంతశాస్త్రము" అను పదసమూహము దేవునిలో మరియు దేవుని యొక్క అధ్యయనమును సూచిస్తుంది. ఇది దేవుని స్వయం-ఉనికిపై, ఆయన మహనీయతపై మరియు ఇలాటి విషయాలపై దృష్టి పెడుతుంది. విరుద్ధముగా, "వేదాంతశాస్త్రము" అనే పదము మానవులు, పాపము, మరియు రక్షణ సంబంధమైన సిద్ధాంతములతో సహా, దేవునికి సంబంధించి చర్చించబడిన అన్ని సాధారణ విషయాలను సూచిస్తుంది.

కొన్నిసార్లు సాంకేతిక పదాలనునవి ఒక పదము లేదా పదసమూహములో సంక్లిష్ట విషయాలను సంక్షిప్తీకరించే అనుకూలమైన మార్గములను కూడా సూచిస్తాయి. ఉదాహరణకు, "త్రిత్వము" అనే సాంకేతిక పదము దేవునిని గూర్చిన స్పష్టమైన బోధలను వెంటనే క్రోడీకరించి తెలియజేయు ఒక పదముగా ఉంది. వేదాంతపరమైన చర్చలో "త్రిత్వము"ను గూర్చి ప్రస్తావించిన ప్రతీసారి సమయము తీసుకొని దాని సిద్ధాంత సంకటములన్నిటినీ వివరించుటకంటే "త్రిత్వము" అని చెప్పడం చాలా సులభంగా ఉంటుంది. అన్ని కార్యక్రమాల్లో, వేదాంత సాంకేతిక పదములు అనునవి వేదాంతశాస్త్రములో ప్రత్యేక అర్థమును కలిగిన పదములు మరియు పదసమూహములుగా ఉన్నాయి.

ఇప్పుడు సాంకేతిక పదముల యెడల మనకొక ప్రాథమిక అవగాహన కలిగింది, కాబట్టి మరొక విషయమును మనము చూద్దాము: పదములు మరియు భావనల మధ్య సంబంధము. మనము ఉపయోగించే పదములు మరియు ఈ పదములు వ్యక్తపరచే ఆలోచనలు లేదా భావనల మధ్య సంబంధాలు ఏమిటి? ఒకదానికొకటి అనుగుణంగా అవి ఎలా ఉన్నాయి?

## పదములు మరియు భావనలు

ఈ అంశమును రెండు కోణాల నుండి పరిశీలిద్దాము: మొదటగా, సాధారణ భాషలో పదములు మరియు భావనల మధ్య సంబంధాలు; మరియు రెండవదిగా, లేఖన భాషలో పదములు మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

భావనల మధ్య సంబంధాలు. సాధారణ భాషలో పదములు మరియు భావనలు ఒకదానితోనొకటి ఎలా సంబంధము కలిగి ఉంటాయో మొదటిగా చూద్దాము.

## సాధారణ భాష

మీ మనస్సులో ఉన్న భావనలకు పదములు ఎలా సంబంధము కలిగియుంటాయో అని మీరు చాలామందిని అడిగినట్లైతే, వారు ఉపయోగించే ప్రతీ పదమునకు అనుగుణమైన ఆలోచన ఉంటుందని వారు చెప్తారు. పదములు మరియు భావనల మధ్య సూటైన ఒకటితో మరొకటి అనుగుణంగా ఉండు అనుబంధం ఉందని చాలామంది ప్రజలు ఆలోచిస్తుంటారు.

ప్రజలు ఈ విధముగా ఎందుకు ఆలోచిస్తారనేది కనుగొనడం అంత కష్టం కాదు. చిన్నపిల్లలు తమ తల్లిదండ్రుల భాషను నేర్చుకొను విధానమును మనము పరిశీలించినప్పుడు, ఎక్కువగా వారు ప్రజల పేర్లు, వస్తువులు మరియు చిన్న చిన్న పనులను నేర్చుకోవడం ఆరంభిస్తారు. తల్లి తనవైపు చూపించుకొని "అమ్మ" అని చెప్తుంది, లేదా చిన్న రొట్టె ముక్కను పట్టుకొని "రొట్టె" అని చెప్తుంది. సమయం గడచేకొద్దీ, పిల్లలు మరిన్ని పదాలు నేర్చుకుంటారు, మరియు ఆ పదములను మరిన్ని ఎక్కువ భావనలతో అనుబంధిస్తారు. రెండవ భాషను నేర్చుకొనే పెద్దలు, పదము వెంబడి పదముతో భాషను నేర్చుకొనేప్పుడు తరచు ఇలాటి ప్రక్రియతోనే ఆరంభిస్తారు. ఈ ప్రాథమిక దశలలో, తరచు ఒక పదమును ఒక భావనతో అనుబంధించడం వాస్తవం.

అయితే దీనిని గూర్చి ఆలోచించడం మానివేసినప్పుడు, పదములు మరియు భావనల మధ్య ఉన్నటువంటి సంబంధము నిజానికి మరింత సంక్లిష్టంగా ఉంటుంది. రెండు సరళమైన ప్రకటనలతో ఈ సంక్లిష్టతలను మనము క్రోడీకరించవచ్చు. ఒకవైపు, అనేక పదాలు ఒక భావనను సూచించవచ్చు. మరోవైపు, ఒక పదము అనేక భావనలను సూచించవచ్చు. ఈ విషయమును రెండు వైపులా పరిశీలించి చూద్దాము, మరియు అనేక పదములు ఒక భావనను సూచిస్తాయి అనుదానితో ఆరంభించుదము.

ఒక భావనను వ్యక్తపరచడానికి తరచు అనేక పదములను ఉపయోగించు విధానమును చూడడం అంత కష్టం కాదు. ఉదాహరణకు, నాకు బెక్కి అను పేరుగల ఒక కుమార్తె ఉంది. నేను ఆమెను గూర్చి ఎవరితోనైన సంభాషించునప్పుడు, "బెక్కి," "నా కుమార్తె," "వారెన్ భార్య," "మేగీ తల్లి," "లిల్లీ తల్లి," "నా సంతానం," నా ఒక్కగానొక్క కుమార్తె" అని నేను చెప్పవచ్చు. ఈ జాబితా అలా కొనసాగుతుంటుంది. ప్రతి సందర్భములో, పదములు సూక్ష్మభేదాలను కలిగియుంటాయి కానీ అవన్నియు నా జీవితములో ఆ ప్రత్యేకమైన వ్యక్తిని గూర్చిన ఒకే సంక్లిష్ట భావనను సూచిస్తున్నాయి.

సాధారణమైన భాషలో ఇదే సంగతి మరల మరల చోటుచేసుకుంటుంది. సముద్రమును సూచించే మార్గములన్నిటిని ఆలోచించండి. దేశమును సూచించడానికి ఉపయోగించే పదాలను పరిగణించండి. ప్రపంచములోని ప్రతి భాషలో, అనేక పదాలు ఒకే భావనను సూచిచడం చాలాసార్లు సహజం.

మరోవైపు, ఒకే పదము అనేక భావనలను సూచిస్తుందనడం కూడా వాస్తవమే. దీని కొరకు, మీ సొంత భాషలోని నిఘంటువును చూడండి. ఒక పదమునకు అనేక అర్థములు కలవని నిఘంటువులోని అనేక పదాలు సూచిస్తున్నాయి. ఒక పదము అనేక భావనలను సూచిస్తుందని ఈ బహుళ నిర్వచనములు తెలియజేస్తున్నాయి.

అనుదిన సంభాషణలో నుండి కేవలము ఒక ఉదాహరణను మాత్రం చూద్దాం. "బార్" అను ఆంగ్ల పదమును గమనించండి. ఈ ఒక్క పదము వివిధ అర్థములను ఇస్తుంది. కమ్మి, సూదంటురాయి,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

న్యాయవాదుల వృత్తిపరమైన సంస్థ, నిషేధము, పానీయములు మరియు ఆహారము పంచు కౌంటర్, మరియు ఇతర అనేక అర్థములను ఇస్తుంది. ఇది ఎలా ఉపయోగించబడినదో అనుదానిపై ఆధారపడి, ఇది మరియు అనేక ఇతర పదములు అనేక వేర్వేరు భావనలను వ్యక్తపరుస్తాయి.

కాబట్టి, సాధారణముగా ఒక భాషలో, పదములు మరియు భావనల మధ్య ఎల్లప్పుడు పరస్పర సహకారమనేది ఉండదు. బదులుగా, అనేక పదములు ఒకే భావనను సూచించగలవు, మరియు ఒకే పదము అనేక భావనలను సూచించగలదు.

సాధారణ భాషలో పదములు మరియు భావనలు ఒకదానితోనొకటి కలిగిన సంబంధాలను గూర్చిన సంక్లిష్ట మార్గాలను చూచాము, కాబట్టి లేఖన భాషలో అవి ఎలా సంబంధం కలిగియున్నాయో ఇప్పుడు చూద్దాము. మనము బైబిలును గూర్చి మాట్లాడుతున్నప్పుడు పదములు మరియు భావాలు ఒకదానికొకటి ఎలా సంబంధము కలిగియున్నాయి? పరిస్థితి వేరుగా ఉందా? లేదా ఒకటిగానే ఉందా?

## లేఖన భాష

వాస్తవమేమిటంటే, బైబిలు సాధరణ భాషలో వ్రాయబడింది. కాబట్టి, సాధారణ భాషలో అనేక పదములు ఒకే భావనను సూచిస్తున్నట్లుగానే, లేఖన భాషలో కూడా అనేక పదములు ఒకే భావనను సూచిస్తున్నాయి. మరియు సాధారణ భాషలో ఒకే పదము అనేక భావనలను సూచిస్తున్నట్లుగానే, లేఖన భాషలో కూడా ఒకే పదము అనేక భావనలను సూచిస్తున్నది. లేఖనములో అనేక పదములు ఒకే భావనను సూచిస్తున్నాయను వాస్తవమును మొదటిగా చూద్దాము.

బైబిలు పదములన్నియు క్రైస్తవ జీవనమను భావనను సూచిస్తున్నట్లుగా చూడడం, ఈ భాషా ప్రయోగమును చూచుటకు ఒక సులభమైన మార్గమైయున్నది. కేవలము ఒక రచయిత, అపొస్తలుడైన పౌలు, క్రైస్తవ జీవనమును సూచించిన అనేక మార్గాలను ఒక క్షణం పరిశీలించండి. 1 థెస్సలొనీకయులకు 4:3లో ఆయన దానిని “పరిశుద్ధపరచబడుట” అని పిలచాడు. 1 కొరింథీయులకు 4:17లో ఆయన దానిని గూర్చి “నమ్మకత్వము” అని మాట్లాడెను. ఆయన క్రైస్తవ జీవనమును గూర్చి రోమీయులకు 16:19లో “విధేయత” అని కూడా సూచించాడు. గలతీయులకు 5:25లో “ఆత్మను అనుసరించి నడుచుకొనుట” అను పదసమూహముతో సూచించాడు. మరియు రోమీయులకు 8:29లో “క్రీస్తు సారూప్యము”గా అని, అదే విధముగా 2 కొరింథీయులకు 3:18లో “మార్చబడుట” అని వర్ణించాడు. ఈ ఉదాహరణలన్నిటిలో, పౌలు అదే విషయము గూర్చి మాట్లాడుచున్నాడు: “క్రైస్తవ జీవనము” అని దానిని మనము పిలవచ్చు.

అనేక రకాలుగా సూచింపబడగల అనేక ఇతర భావనలు కూడా లేఖనములో ఉన్నాయి. ఉదాహరణకు, లేఖనములో యేసుకున్న అనేక పేర్లను గూర్చి ఆలోచించండి. “యేసు” లేదా “నజరేయుడైన యేసు” అని పిలువబడుటతో పాటుగా, గ్రీకు భాషలో సాధారణంగా క్రీస్తు లేదా క్రిస్టోస్ అని పిలువబడెను, ఇది “అభిషేకించబడిన వాడు” అను అర్థమిచ్చు హెబ్రీ పదమైన మెషియాక్ యొక్క గ్రీకు అనువాదముగా ఉన్నది. అపొస్తలుల కార్యములులు 1:21లో సాధారణంగా “ప్రభువు” అని పిలువబడెను, మరియు 2 పేతురు 1:11లో “రక్షకుడు” అని పిలువబడెను. దీనితో పాటుగా, బైబిలు ఆయనను తీతుకు 2:13లో “దేవుడు” అని, యోహాను 1:1లో “వాక్యము” అని, 1 కొరింథీయులకు 15:45లో “కడపటి ఆదాము” అని, లూకా 1:35లో “దేవుని కుమారుడు” అని, మత్తయి 21:9లో “దావీదు కుమారుడు” అని, లూకా 19:38లో “రాజు” అని, కొలస్సీయులకు 1:15లో “సర్వసృష్టికి ఆదిసంభూతుడు” అని, మరియు 1 తిమోతి 2:5లో “మధ్యవర్తి” అని పిలుస్తుంది. వాస్తవానికి, ఈ పదములన్నియు వివిధ స్వల్పభేదాలను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కలిగియున్నాయి, కానీ త్రిత్వములోని రెండవ వ్యక్తియు, మన ప్రభువైన యేసుక్రీస్తు అను, ఒకే వ్యక్తిని సూచించు పదాల సమూహముగా ఉన్నాయి. కాబట్టి సాధారణ భాషవలె, లేఖనములు కూడా తరచు ఒకే భావనను సూచించు అనేక పదములను ఉపయోగిస్తాయని మనము చూడవచ్చును.

మరోవైపు, లేఖనములు కూడా అనేక భావనలను సూచించడానికి ఒకే పదమును ఉపయోగిస్తాయి. కొన్నిసార్లు ఈ సాధారణ పదములు మరియు భావనలు క్రమబద్ధ వేదాంతశాస్త్రములో తక్కువ ప్రాముఖ్యత కలిగినట్లు కనిపిస్తాయి. కానీ ఈ భావనలు వేదాంతములో అతి ప్రాముఖ్యమైనవైనప్పటికీ కూడా, లేఖనములు వివిధ భావనలను సూచించడానికి ఒకే పదమును ఉపయోగిస్తాయి. క్రమబద్ధ వేదాంతశాస్త్రములో ప్రధాన పాత్ర పోషించే లేఖన భాగములోని రెండు పదములను చూద్దాము. మొదటిగా, "నీతిమంతులుగా తీర్చబడుట" అను పదమును చూద్దాము, మరియు రెండవదిగా, "పరిశుద్ధపరచబడుట" అను పదమును చూద్దాము.

క్రొత్త నిబంధన గ్రీకు క్రియా పదము *డికాయియో* (δικαιόω)కు సంబంధించిన పదాల సమూహమును ముందుగా చూద్దాము: మనము సాధారణంగా "నీతిమంతునిగా తీర్చుట," "నీతిమంతునిగా తీర్చబడియుండుట," మరియు "నీతిమంతునిగా తీర్చబడుట" అని అనువదించు పదాలు. నీతిమంతులుగా తీర్చబడుటను గూర్చి క్రొత్త నిబంధన గ్రంథము అనేక విషయాలను చెప్తుంది, కానీ మన ఉద్దేశము కొరకు కేవలము రెండు వచనములను మాత్రేమ చూద్దాము.

మొదటిగా, రోమీయులకు 3:28లో పౌలు ఈ మాటలు వ్రాసాడు:

> కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండ విశ్వాసమువలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని యెంచుచున్నాము (రోమీయులకు 3:28).

ఈ వచనములో "నీతిమంతులుగా తీర్చబడుట" అని అనువదించబడిన పదము *డికాయియో* నుండి తీసుకొనబడినది. ఇక్కడ మరియు ఇతర అనేక వాక్యభాగాల్లో, *డికాయియో* అనేది "కేవలము విశ్వాసము ద్వారానే" జరుగుతుందని, అనగా పరిపూర్ణంగా మానవ అర్హతకు వెలుపలే జరుగుతుందని పౌలు స్పష్టంగా చెప్పాడు. ఈ కోణములో, నీతిమంతులుగా తీర్చబడుట అనగా క్రైస్తవులు మొదటిగా క్రీస్తును విశ్వసించినప్పుడు మరియు ఆయన నీతి వారికి ఆపాదించబడినప్పుడు వారిలో చోటుచేసుకొనే నీతిని గూర్చిన ప్రకటన.

*డికాయియో* అను పదము యొక్క రెండవ ఉపయోగము యాకోబు 2:24లో కనిపిస్తుంది. అక్కడ మనము ఈ విధముగా చదువుతాము:

> మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రముకాక క్రియల మూలమునను నీతిమంతుడని యెంచబడునని, మీరు దీనివలన గ్రహించితిరి (యాకోబు 2:24).

పౌలు రోమీయులకు 3:28లో ఉపయోగించిన విధానమునకు భిన్నముగా, యాకోబు ఇక్కడ *డికాయియో*ను "నీతిమంతునిగా తీర్చబడిన" అని అనువదించాడు. "క్రియలు కాక కేవలము విశ్వాసము ద్వారానే" నీతిమంతులుగా తీర్చబడుదుము అని పౌలు చెప్పాడు, కానీ యాకోబు మాత్రం "క్రియల మూలమున" నీతిమంతులుగా యెంచబడుదుము అని చెప్పాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆసక్తికరముగా, యాకోబు మరియు పౌలు తమ అభిప్రాయములను నిరూపించుకోడానికి అబ్రాహాము ఉదాహరణను దృష్టికి తెచ్చుకున్నారు. రోమీయులకు 4:1-5లో అబ్రాహామును గూర్చిన పౌలు చర్చను మనము చూచినట్లైతే, అబ్రాహాము దేవుని నమ్మెను మరియు అది అతనికి నీతిగా యెంచబడెను అని చెప్పినప్పుడు అతడు ఆదికాండము 15లో గల సంఘటలను సూచిస్తున్నాడని స్పష్టమౌతుంది. కేవలము విశ్వాసము ద్వారానే నీతిమంతునిగా యెంచబడెనని దేవుడు మొదట ప్రకటించినప్పుడు, అది అబ్రాహాము మొదటిగా నీతిమంతునిగా యెంచబడుట అయ్యింది.

అయితే యాకోబు ఆదికాండము 15లో జరిగిన సంఘటనలకు 30 యేండ్లు ఆలస్యంగా జరిగిన ఆదికాండము 22లోని సంఘటనలను సూచిస్తున్నాడు. ఆదికాండము 22లో, దేవుడు అబ్రాహాము విశ్వాసమును పరీక్షించడానికి మోరీయా పర్వతము మీద తన కుమారుడైన ఇస్సాకును బలి అర్పించుమని ఆజ్ఞాపించెను. ఈ విధముగా అబ్రాహాము మొదటి విశ్వాసము "నెరవేర్చబడెను" అని యాకోబు 2:23 చెప్తుంది. ఈ సందర్భములో, అబ్రాహాము తొలిసారిగా నీతిమంతునిగా యెంచబడెనను ప్రకటనను గూర్చి యాకోబు మాట్లాడుటలేదు, కానీ ఆయన నీతి యొక్క "ఆధారము" లేదా "నిరూపణ"ను గూర్చి మాట్లాడుచున్నాడు.

కాబట్టి, *డికాయియో* అను గ్రీకు పదమును క్రొత్త నిబంధన రచయితలు కనీసము రెండు వేర్వేరు విధాలుగా ఉపయోగించారనునది స్పష్టమౌతుంది.

నీతిమంతునిగా తీర్చబడుటను గూర్చి ఇప్పటివరకు మనము చూచినది అసాధారణమైనది కాదు. ఉదాహరణకు, గమనించండి, గ్రీకు క్రియాపదమైన *హగియాజో* (ἁγιάζω)కు, సంబంధించిన పదముల కుటుంబము, "పరిశుద్ధపరచుట," "పరిశుద్ధపరచబడుట," "పరిశుద్ధుడు" మరియు "పరిశుద్ధత" అని కూడా అనువదించబడతాయి. ఈ ఒక్క పదముల సమూహామే క్రొత్త నిబంధన గ్రంథములోని అనేక వేర్వేరు భావనలను తెలియజేస్తుంది. ఉదాహరణగా, ఈ ఒక్క పదము ద్వారానే మూడు వివిధ భావనలను సూచించిన రచయితయైన అపొస్తలుడైన పౌలును చూద్దాము.

మొదటిగా, 1 కొరింథీయులకు 6:11లో ఈ మాటలను మనము చదువుతాము:

> **ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి (1 కొరింథీయులకు 6:11).**

ఈ వాక్యభాగములో, ఒక వ్యక్తి క్రీస్తు యొద్దకు వచ్చినప్పుడు, ఆ వ్యక్తి పాపము నుండి వేరుచేయబడి దేవునికి ఆమోదయోగ్యమైనవానిగా ఉండునట్లు ఆయన యెడల దేవుడు జరిగించు కార్యమును సూచించుటకు పౌలు "పరిశుద్ధపరచబడుట," లేదా *హగియాజో* (ἁγιάζω), అను పదమును ఉపయోగించాడు. కొన్నిసార్లు ఇది నిశ్చయ పరిశుద్ధత అని పిలువబడుతుంది. వాటి నేపథ్యాలలో ఆయన ఉపయోగించు ఇతర పదములకు కూడా దీనినే సూచిస్తున్నాడని మనము చెప్పవచ్చు. తమ పాపముల నుండి "కడుగబడి," "పరిశుద్ధపరచబడి" దేవునికి ఆమోదయోగ్యమైనవారిగా మరియు పవిత్రులుగా చేయబడి మరియు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా "తీర్చబడ్డారు" అని కొరింథీయులను గూర్చి పౌలు మాట్లాడెను. ఇక్కడ, "పరిశుద్ధపరచబడుట" అనేది నూతన విశ్వాసులు నీతిగా తీర్చబడి, నిశ్చయాత్మకంగా క్రీస్తులో చేరినప్పుడు పొందుకొనే ఆరంభ పరిశుద్ధతను సూచిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రెండవదిగా, “పరిశుద్ధపరచబడుట” (లేదా *హగియాజో*) అను పదము యొక్క మరొక ఉపయోగము 1 థెస్సలొనీకయులకు 4:3లో కనిపిస్తుంది. అక్కడ పౌలు ఈ మాటలు వ్రాసాడు:

> **మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము (1 థెస్సలొనీకయులకు 4:3).**

ఈ వాక్యభాగములో, విశ్వాసులు నిశ్చయముగా పొందుకొనవలసిన విషయమును గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు. కొన్నిసార్లు ఇది ప్రగతిశీల పరిశుద్ధత అని పిలువబడుతుంది. పరిశుద్ధపరచబడుటను జారత్వమునకు దూరముగా ఉండాలను విషయముతో కలిపి మాట్లాడుతూ పరిశుద్ధపరచబడుట అనగా ఏమిటో పౌలు వివరించాడు. ఇక్కడ *హగియాజో* అనునది విశ్వాసులు తమ జీవితములో పాపమును నివారించే క్రమమైన ప్రక్రియను సూచిస్తుంది.

మూడవ వాక్యభాగములో, *హగియాజో* అను పదమును పౌలు మరొక రీతిగా ఉపయోగించాడు. 1 కొరింథీయులకు 7:14లో పౌలు ఏమి వ్రాసాడో వినండి:

> **అవిశ్వాసియైన భర్త భార్యనుబట్టి పరిశుద్ధ పరచబడును; అవిశ్వాసురాలైన భార్య విశ్వాసియైన భర్తనుబట్టి పరిశుద్ధపరచబడును. లేనియెడల మీ పిల్లలు అపవిత్రులై యుందురు, ఇప్పుడైతే వారు పవిత్రులు (1 కొరింథీయులకు 7:14).**

ఈ వాక్యభాగములో, విశ్వాసి మరియు అవిశ్వాసులైన భాగస్వాములున్న కుటుంబములను గూర్చి పౌలు వివరించుచున్నప్పుడు *హగియాజో* అను పదముతో సంబంధము కలిగిన పదముల సమూహమును అధికంగా ఉపయోగించాడు. మొదటిగా, అవిశ్వాసియైన భర్త విశ్వాసియైన భార్యను బట్టి పరిశుద్ధపరచబడును, అనగా *హగియాజో* చేయబడును అని ఆయన చెప్పాడు. రెండవదిగా, అవిశ్వాసియైన భార్య విషయములో కూడా అదే వాస్తవమని ఆయన చెప్పాడు. మరియు మూడవదిగా, ఈ కుటుంబములలోని పిల్లలు “పరిశుద్ధులు” లేదా పరిశుద్ధపరచబడ్డారు అని కొరింథీయులకు జ్ఞాపకము చేయుటకు ఆయన ఇక్కడ పదము యొక్క విశేషణ రూపమును ఉపయోగించాడు.

ఇప్పుడు, దేవుడు ఈ అవిశ్వాసులను ఆయనకు ఆమోదయోగ్యముగా చేసుకొనుటకు పాపము నుండి వేరుచేస్తాడని పౌలు అభిప్రాయం కాదు. లేదా విశ్వాసుల పిల్లలు రక్షించబడ్డారనీ కాదు. లేదా క్రైస్తవులవలె వారందరూ పరిశుద్ధతను పొందుకుంటున్నారని కూడా కాదు. రక్షణ కొరకు రక్షించబడు విశ్వాసము అవసరమని పౌలు యొక్క ఇతర రచనల ద్వారా స్పష్టమౌతుంది. ఇక్కడ, పౌలు బదులుగా రక్షణ లేని పరిశుద్ధత అని మనము పిలచే భావనను సుచిస్తున్నాడు, అనగా కుటుంబములో ఒక విశ్వాసి ఉంటే ఆ విశ్వాసి ప్రసన్నత వలన ఆ కుటుంబములోని అవిశ్వాసులు మరియు పిల్లలు పరిశుద్ధపరచబడతారను భావనను సూచిస్తున్నాడు. కాబట్టి, నిజమైన విశ్వాసుల యొక్క ఆరంభ అనుభవమును, ప్రగతిశీల పరిశుద్ధతను, మరియు రక్షించబడు విశ్వాసము లేనప్పటికీ కొంతమంది అవిశ్వాసులను వేరుచేయుటను సూచించుటకు *హగియజో* అను బైబిలు పదమును పౌలు ఉపయోగించుటను మనము చూడవచ్చు.

నీతిమంతులుగా తీర్చబడుట మరియు పరిశుద్ధపరచబడుట అను పదములను గూర్చి మనము చూచినదే బైబిల్లోని ఇతర ప్రాముఖ్యమైన వేదాంతపదముల యెడల కూడా వాస్తవమైయున్నది. సాధారణ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

భాషవలెనే, లేఖనములో కూడా ఒక పదము అనేక వివిధ భావనలను సూచిస్తుంది. లేఖనములోని పదములు మరియు భావనల మధ్యగల ఈ సంక్లిష్ట సంబంధము మూడవ విషయము వైపు మన దృష్టిని మళ్లిస్తుంది, అదేదనగా క్రమబద్ధ వేదాంతశాస్త్రములో సాంకేతిక పదములు మరియు పదసమూహముల యొక్క అవసరత.

## అవసరత

విద్యార్థులు క్రమబద్ధ వేదాంతశాస్త్రమును మొదటిగా ఎదుర్కొన్నప్పుడు, వారు నేర్చుకొనవలసిన, అంతములేని జాబితాగా అగుపడుచున్న, సాంకేతిక పదాలను చూచి తికమకపడుతుంటారు. “విషయాలను తెలియజేయడానికి ఈ ప్రత్యేకమైన మార్గాలన్నిటినీ మనము ఎందుకు నేర్చుకోవాలి? బైబిలు చెప్పిన రీతిగానే వాటిని మనము ఎందుకు చెప్పకూడదు?” అని నన్ను వారు ఎన్నిసార్లు అడిగారో నేను మీకు చెప్పలేను.

అవును, ఒక స్థాయిలో సాంకేతిక పదాల యొక్క అవసరము లేదు. అవి లేకుండా కూడా వేదాంతశాస్త్రమును అధ్యయనం చేయవచ్చు, నేర్చుకోవచ్చు, మరియు బోధించవచ్చు. అయితే మరొకవైపు, లేఖనమంతటిని హత్తుకొనే పొందికైన క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు సాంకేతిక పదాలు అవసరం. బైబిలు పదములు మరియు భావనల మధ్యగల సంబంధములు అనేక విధములుగా ఉన్నాయి గనుక క్రమబద్ధ వేదాంతపండితులు ప్రత్యేకమైన పదాలను అభివృద్ధి చేసారు, మరియు అవి కొన్నిసార్లు కృత్రిమంగా ఉన్నా సంభాషణను స్పష్టం చేస్తాయి.

సమీకరణ యొక్క ఇరువైపులా స్పష్టత యొక్క అవసరతను చూచుటలో ఇది సహాయపడుతుంది: మొదటిగా, అనేక పదములు ఒకే భావనను తెలియజేయునప్పుడు వచ్చే గందరగోళమును చూద్దాము; మరియు రెండవదిగా, ఒకే పదము బైబిల్లోని అనేక భావనలను సూచించునప్పుడు వచ్చే వివిధ గందరగోళములను చూద్దాము. బైబిల్లోని అనేక పదములు ఒకే భావనను సూచించుటలోగల సాంకేతిక పదముల అగత్యమును గూర్చి మొదటగా చూద్దాము.

### అనేక పదములు — ఒక భావన

మనము చూచినట్లుగా, బైబిలు రచయితలు తరచు అనేక వ్యక్తీకరణలతో ఒకే ప్రాథమిక భావనను సూచిస్తారు. చాలాసార్లు, క్రమబద్ధ వేదాంతపండితులులు తాము కోరుకొనిన స్పష్టతను చేరుకొనుటను ఈ వాస్తవం కష్టతరం చేస్తుంది. కాబట్టి క్రమబద్ధీకులు తమ అభిప్రాయమును స్పష్టం చేయడానికి సాంకేతిక పదాలను రూపొందిస్తారు. ఇదెలా పనిచేస్తుందో ఉదహరించుటకు, సంఘమును గూర్చి బైబిలు మాట్లాడే విధానమును పరిశీలిద్దాము.

సంఘ సిద్ధాంతముపై బైబిలు యొక్క బోధనను సహజంగా “సంఘ శాస్త్రము” అని పిలుస్తారు. ఈ సాంకేతిక పదము ఎక్లెసియ (ἐκκλησία) నుండి తీసుకొనబడింది, మరియు ఇది “సంఘము”నకు క్రొత్త నిబంధన గ్రీకు పదము. ఒక వేదాంతపండితుల సమూహము తాము కోరిన ఏదొక వేదాంత అంశమును గూర్చి వేదాంత సమాజముతో మాట్లాడుటకు కూడుకొనిన సందర్భమును ఒకసారి ఆలోచించండి. ఒక వేదాంతపండితుడు ఈ విధముగా మొదలుపెట్టవచ్చు: “దేవుని ఇశ్రాయేలు” అను సిద్ధాంతముపై నేడు నేను చర్చించబోతున్నాను. మరొక వేదాంతపండితుడు, “దేవుని ఆలయము” అను సిద్ధాంతముపై నేను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చర్చించబోతున్నాను అని చెప్పవచ్చు. ఇంకొకరు, “క్రీస్తు శరీరము”ను గూర్చి చర్చించబోతున్నాను అని చెప్పవచ్చు.

వాస్తవానికి, ఈ వేదాంతపండితులు ఏమి మాట్లాడాలనుకుంటున్నారో వెంటనే స్పష్టమవ్వదు. “దేవుని ఇశ్రాయేలు,” “దేవుని ఆలయము,” మరియు “క్రీస్తు శరీరము” అను లేఖనములోని పదసమూహములు సంఘమును మాత్రమే కాకుండా అనేక ఇతర భావనలను కూడా సూచిస్తాయి. “దేవుని ఇశ్రాయేలు” అనగా ఇశ్రాయేలు జనాంగమునకు సంబంధించినది కావచ్చు. “దేవుని ఆలయము” అనగా పాత నిబంధన దేవాలయమును సూచించవచ్చు. “క్రీస్తు శరీరము” అనునది యేసు భౌతిక శరీరమును సూచించవచ్చు. ఎవరు చెప్పగలరు?

సంఘమును గూర్చి ఇన్ని విధాలుగా మాట్లాడుటలో తప్పులేదు. క్రొత్త నిబంధన, సంఘమను ఒక భావనను ఈ విధములుగా మరియు ఇతర అనేక విధములుగా కూడా సూచిస్తుంది. అయినప్పటికీ, ఈ ప్రకటనలు కలిగించు గందరగోళమును ఊహించడం అంత కష్టం కాదు. ఈ వేదాంతపండితులు అదే అంశమును గూర్చి మాట్లాడుతున్నారో లేదా ఇతర అంశములను గూర్చి మాట్లాడుతున్నారో ఖచ్చితముగా చెప్పలేము. ఈ విధమైన గందరగోళమును నివారించాలంటే, సంఘమును గూర్చిన బైబిలు బోధనను చర్చించడానికి క్రమబద్ధ వేదాంతపండితులు “సంఘశాస్త్రము” అనే సాంకేతిక పదమును ఉపయోగిస్తారు.

సులభంగా చెప్పాలంటే, అనేక బైబిలు పదములు ఒకే భావనను సూచిస్తున్నాయి గనుక గందరగోళం కలుగుతుంది. అయితే వేదాంతపండితులు తమ అభిప్రాయములను స్పష్టం చేయడానికి సాంకేతిక పదములను ఉపయోగించినప్పుడు ఈ గందరగోళము తొలగించబడుతుంది.

## ఒకే పదము — అనేక భావనలు

లేఖనములోని ఒకే పదము లేదా పదసమూహము అనేక వివిధ విషయాలను తెలియజేస్తుందను సత్యమువలన కలిగిన గందరగోళమును నివారించడానికి కూడా క్రమబద్ధ వేదాంతపండితులు సాంకేతిక పదాలను రూపొందిస్తారు. కాబట్టి, స్పష్టముగా సంభాషించుటకు, క్రమబద్ధీకులు సాంకేతిక పదాలకు ప్రత్యేక, మరియు కృత్రిమంగా చిన్నగానున్న, నిర్వచనములను అభివృద్ధి చేసారు.

ఉదాహరణకు, క్రమబద్ధ వేదాంతశాస్త్రములో “నీతిమంతునిగా తీర్చబడుట” మరియు “పరిశుద్ధపరచబడుట” అను పదములను ఉపయోగించే విధానమును చూద్దాము. సంస్కరణలో, ప్రొటెస్టెంట్లు రోమన్ కాథలిక్ లకు విరుద్ధముగా *ఆర్డో సాల్యుటిస్* ను (రక్షణను వ్యక్తులకు అనువర్తించు క్రమము) వివరించే ఒక మార్గాన్ని అభివృద్ధి చేసారు. ప్రొటెస్టెంట్ సాంకేతిక శబ్దావళిలో, క్రీస్తు నీతిని దేవుడు ఒక వ్యక్తిలోకి ఆపాదించినప్పుడు నీతిమంతునిగా తీర్చబడుట అనేది ఆరంభ ప్రకటనగా ఉంటుంది. నీతిమంతులుగా తీర్చబడుట అనునది కేవలము దైవానుగ్రహమైనది, అనగా, ఇదంతయు దేవుని పని, మరియు దీనిలో మానవులు పరిపూర్ణముగా నిష్క్రియాత్మకులుగా ఉన్నారు. అయితే, పరిశుద్ధపరచబడుట, అనునది ప్రొటెస్టెంట్ *ఆర్డో సాల్యుటిస్* లో నీతిమంతునిగా తీర్చబడుటను అనుసరించు పవిత్రపరచబడే ప్రక్రియగా నిర్వచించబడింది. ఈ కోణంలో, పరిశుద్ధపరచబడుట అనగా దైవానుగ్రహము కాదుగానీ మానవులు కూడా పాలుపంచుకొనునది, అనగా కేవలము దేవుని పని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మాత్రమే కాదుగానీ మానవులు పని కూడా ఇమడ్చబడియుంది. ఈ వ్యత్యాసములు ప్రొటెస్టెంట్ వేదాంతశాస్త్రమునకు అత్యంత ప్రాముఖ్యమైనవి.

అయితే "నీతిమంతునిగా తీర్చబడుట," మరియు "పరిశుద్ధపరచబడుట" అను పదాలను క్రొత్త నిబంధనలో కనిపించే అన్ని విధాలుగా ఉపయోగించు స్వేచ్ఛను కలిగి ఉన్నటువంటి వేదాంతపండితులు పరిశుద్ధపరచబడుట అను సిద్ధాంతమును వివరించు విధానమును ఊహించండి.

వారు ప్రప్రథమంగా "నీతిమంతులుగా తీర్చబడిన తరువాతనే పరిశుద్ధపరచబడుట అనేది జరుగుతుంది" అని చెప్తారని మనము సులభంగా ఊహించవచ్చు. ఈ ప్రకటన ప్రొటెస్టెంట్ రక్షణ క్రమములో బాగుగా సరిపోతుంది. అయితే ప్రొటెస్టెంట్ సాంకేతిక పదాలను ఉపయోగించుటకు శ్రద్ధచూపని వేదాంతపండితులు, రెండవదిగా "పరిశుద్ధపరచబడుట మరియు నీతిమంతులుగా తీర్చబడుట రెండు ఒకేసారి జరుగుతాయి" అని కూడా చెప్పవచ్చు. పరిశుద్ధపరచబడుట అను పదము ఒక వ్యక్తి నీతిమంతునిగా తీర్చబడినప్పుడు ఆ వ్యక్తికి మొదటిగా ఇవ్వబడిన పరిశుద్ధతను సూచిస్తున్నట్లు క్రొత్త నిబంధన గ్రంథము మాట్లాడుతుంది గనుక వారు ఈ విధముగా చెప్తారు. ప్రొటెస్టెంట్ సాంకేతిక పదాలతో సంబంధములేని వేదాంతపండితులు మూడవదిగా, "నీతిమంతునిగా తీర్చబడకపోయినప్పటికీ పరిశుద్ధపరచబడుట అనేది జరుగుతుంది" అని కూడా చెప్పవచ్చు. పిల్లలు మరియు విశ్వాసుల యొక్క అవిశ్వాసులైన జీవితభాగస్వాముల పరిశుద్ధతను గూర్చి క్రొత్త నిబంధన గ్రంథము మాట్లాడుతుంది గనుక వారిలా చెప్తారు.

ఈ ప్రకటనలన్నియు బైబిలానుసారమైనవే అనగా బైబిలు ఉపయోగించు విధముగానే వారు కూడా ఈ పదాలను ఉపయోగించారు. అయితే ఈ ప్రకటనలు ఎంత గందరగోళంగా ఉంటాయో చూడడం కష్టతరం కాదు. స్పష్టమైన వివరణ లేకుండా ఇటువంటి ప్రకటనలు చేస్తున్న ఒక వేదాంతపండితుడి మాటలు మనము వినవలసివస్తే, సహజంగా అనేక ప్రశ్నలు ఎదురవుతాయి. ఏ ప్రతిపాదన సరైనది? అవన్నియు వాస్తవాలు కానేరవు. మొట్టమొదటిగా, ఈ ప్రతిపాదనలు ఒకటితో మరొకటి పొంతన లేకుండా ఉన్నాయని చెబుతాము.

తరువాత ఈ పాఠములో, ఈ విధమైన సమస్యను క్రమబద్ధ వేదాంతపండితులు ఎలా చర్చిస్తారో మరింత వివరంగా చూద్దాము. ఇప్పుడు, పరిశుద్ధపరచబడుట మరియు నీతిమంతునిగా తీర్చబడుట వంటి విషయాలను చర్చించడానికి ప్రత్యేకమైన లేదా సాంకేతిక శబ్దావళిని అభివృద్ధి చేయడం ద్వారా క్రమబద్ధ వేదాంతపండితులు ఈ విధమైన గందరగోళమును నివారించడానికి ప్రయత్నిస్తున్నారనే విషయమును పరిశీలిస్తే సరిపోతుంది. వారు ఈ పదాలను పరిమిత మార్గాల్లో నిర్వచిస్తారు, గనుక అవి వారు రూపించు పదజాలములను పరిమితము చేస్తాయి.

క్రమబద్ధతలలో సాంకేతిక పదాల అవసరతను మనము ఇప్పటివరకు చూచాము, కాబట్టి ఇప్పుడు క్రమబద్ధతలో సాంకేతిక పదాల యొక్క స్థానమును గూర్చి చర్చించుదాము.

## స్థానము

ఒక మాటలో, సాంకేతిక పదాలు క్రమబద్ధమైన వేదాంతశాస్త్రము యొక్క ప్రాథమిక నిర్మాణ విభాగాలను ఏర్పరుస్తాయి. మునుపటి పాఠములో, ప్రొటెస్టెంట్ క్రమబద్ధ వేదాంతశాస్త్రము, అరిస్టోటిల్ తర్కముచే గొప్ప ప్రయోజనము పొందిన మధ్యయుగ శాస్త్రీయతత్వ పద్ధతిని అనుసరించినట్లు మనము

గమనించాము. ఈ విషయంలో, క్రమబద్ధత నాలుగు ప్రధాన దశల్లో కొనసాగుతుంది: మొదటిగా, పదముల యొక్క ఖచ్చిత నిర్వచనములను అభివృద్ధి చేస్తుంది. రెండవదిగా, ప్రతిపాదనలను రూపొందించడానికి ఈ పదాలను ఉపయోగిస్తుంది. మూడవదిగా, సిద్ధాంత ప్రకటనలను సృష్టించడానికి స్పష్టమైన న్యాయ ప్రయోగములో ఈ ప్రతిపాదనలను ఉపయోగిస్తుంది. మరియు నాలుగవదిగా, దాని యొక్క తార్కిక వాదనలను హేతుబద్ధమైన సిద్ధాంత వ్యవస్థలో క్రమపరుస్తుంది. వేదాంతశాస్త్రమును నిర్మించునప్పుడు ఏ ఒక్కరూ ఖచ్చితమైన సరళ ప్రక్రియను అనుసరించకపోయినప్పటికీ కూడా, క్రమబద్ధతలను నిర్మించు పద్ధతులను సంగ్రహించేందుకు ఈ ఆకృతి సహాయకరముగా ఉంటుంది.

మన ఆలోచనను వర్ణించుటకు ఒక ఉదాహరణను తీసుకుందాము. క్రీస్తు మరణము అను అంశమును గూర్చి కొంతమంది క్రమబద్ధీకులు చర్చించాలనుకున్నారు అనుకుందాం. మొదటిగా, వారు సాంప్రదాయ క్రైస్తవ శబ్దావళి నుండి అంత్యప్రత్యయమును సృష్టిస్తారు లేదా తీసుకుంటారు. ఈ సందర్భంలో, అనేకమైన ప్రత్యేక వ్యక్తీకరణలు కేంద్ర స్థానమును తీసుకోవచ్చు, అవేవనగా: "రక్షణశాస్త్రం" (రక్షణను గూర్చిన బోధన), *హిష్టోరియ సాల్యుటిస్* (చరిత్రలో రక్షణను దేవుడు నెరవేర్చుట), "ప్రత్యామ్నాయ ప్రాయశ్చిత్తం" (దేవుడు తన ఉగ్రత ఎవరిమీదికి పంపాడో వారికి ప్రతిగా క్రీస్తు మరణించాడను ఆలోచన), మరియు "*ఆర్డో సాల్యుటిస్*" (ఒక వ్యక్తి జీవితంలో రక్షణ చోటుచేసుకొనే ప్రక్రియ). "రక్షించు విశ్వాసము," "మారుమనస్సు," "పాపక్షమాపణ," మరియు "క్రీస్తు" అను పదాలను కూడా వారు ఉపయోగించవచ్చు.

రెండవదిగా, ఒక విధముగా లేదా మరొక విధముగా, క్రీస్తు మరణమును గూర్చిన లేఖనాల బోధనను వ్యక్తీకరించే ప్రతిపాదనలలో క్రమబద్ధీకులు ఈ పదాలను చేర్చుతారు. ఉదాహరణకు, వారు ఈ విధమైన విషయాలను చెప్తారు లేదా ఆలోచిస్తారు: "రక్షణశాస్త్రం అనునది రెండు ప్రాముఖ్యమైన ఉప-అంశములుగా విభజించబడుతుంది: ఆర్డో సాల్యుటిస్ మరియు హిష్టోరియ సాల్యుటిస్." "క్రీస్తు మరణము విశ్వాసులకు ప్రతిగా ప్రత్యామ్నాయ ప్రాయశ్చిత్తము." "క్రీస్తు ప్రత్యామ్నాయ ప్రాయశ్చిత్తము అనునది ఒక వ్యక్తి మారుమనస్సు మరియు నిత్యజీవము కొరకైన ఏకైక నిరీక్షణ." "రక్షించు విశ్వాసము మరియు మారుమనస్సు ఆర్డో సాల్యుటిస్ లో ప్రాముఖ్యమైన విషయాలుగా ఉన్నాయి." ఇవి మరియు అనేక ఇతర ప్రతిపాదనలు క్రీస్తు మరణమును గూర్చిన వేదాంతచర్చలోని సంబంధింత వాస్తవాలను వ్యక్తీకరిస్తాయి.

మూడవదిగా, క్రమబద్ధీకులు నిర్దిష్ట వాస్తవాల మధ్య తార్కిక అనుసంధానాలను భావించునప్పుడు సాంకేతిక పదాలను మరియు ప్రతిపాదనలను సిద్ధాంత ప్రకటనలోకి తీసుకుంటారు. ఉదాహరణకు, వారు ఈ విధమైన సంకలనమును చెప్పవచ్చు లేదా వ్రాయవచ్చు: "క్రీస్తు మరణమును గూర్చిన రక్షణశాస్త్ర ప్రాముఖ్యతను హిష్టోరియ సాల్యుటిస్ మరియు ఆర్డో సాల్యుటిస్ వెలుగులో చూడాలి. ఒకవైపు, హిష్టోరియ సాల్యుటిస్, అనగా రక్షణ చరిత్ర అనునది, క్రీస్తు మరణములో దాని ఆర్డో పరాకాష్టకు చేరుకుంటుంది. ఆయన మరణము పాపములకు శాశ్వత క్షమాపణను కలుగజేయు ప్రత్యామ్నాయ ప్రాయశ్చిత్తముగా ఉంది. మరోవైపు, ఆర్డో సాల్యుటిస్ లో క్రీస్తు ప్రాయశ్చిత్తపు ప్రయోజనములు అనువర్తించబడే వరకు కూడా ఏ వ్యక్తియు క్షమించబడడు మరియు రక్షించబడడు. ప్రజలు తమ పాపముల నిమిత్తమ మారుమనస్సు పొంది, రక్షించు విశ్వాసమును అభ్యసించి, క్షమాపణ కొరకు క్రీస్తును నమ్మినప్పుడు, నిత్యజీవం పొందుకుంటారు."



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చివరిగా, క్రీస్తు ప్రాయశ్చిత్తమును గూర్చిన ఈ సాంకేతిక పదాలు, ప్రతిపాదనలు మరియు సిద్ధాంత ప్రకటనలు క్రమబద్ధీకులను విస్తృత దృక్పథము వైపు నడిపిస్తాయి. వారు క్రీస్తు యొక్క ప్రత్యామ్నాయ ప్రాయశ్చిత్త మరణమును క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క విస్తృత పద్ధతిలో చరిస్తారు, మరియు ఈ విధమైన ప్రశ్నలకు సమాధానమియ్యడానికి ప్రయత్నిస్తారు. క్రీస్తు మరణము రక్షణశాస్త్రమును విస్తృత చిత్రములో ఎలా సరిపోతుంది? దేవుని గూర్చిన వేదాంతశాస్త్రము, మానవశాస్త్రము, సంఘశాస్త్రము మరియు రాకడశాస్త్రము వంటి ఇతర సిద్ధాంతములతో రక్షణశాస్త్రము యొక్క సంబంధము ఏమిటి?

క్రమబద్ధ వేదాంతశాస్త్ర నిర్మాణ ప్రక్రియను ఈ విధముగా చూడడమనేది కొంతవరకు కృత్రిమంగా ఉంటుంది. వాస్తవ ఆచరణలో, ఈ దశలన్నియు ఒకదానిపైనొకటి ఆధారపడి పరస్పర సహకార అల్లికలను ఏర్పాటుచేస్తాయి. వేదాంతపండితులు క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించునప్పుడు, ఎల్లవేళలా ఈ నాలుగు దశలను పాటిస్తారు. అయితే వేదాంతపండితులు పనిచేసే పద్ధతితో సంబంధము లేకుండా కూడా, సాంకేతిక పదాలు క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క అత్యంత ప్రాథమిక నిర్మాణ విభాగాలను రూపొందిస్తాయి.

ఇప్పటి వరకు వేదాంతశాస్త్రములోని సాంకేతిక పదాల సాధారణ ధోరణిని మనము నిర్మించాము, ఈ పాఠంలోని రెండవ ప్రధాన అంశమును ఇప్పుడు చూద్దాము: సాంకేతిక పదముల నిర్మాణము. క్రమబద్ధీకులు తాము ఉపయోగించే ప్రత్యేక వ్యక్తీకరణములను ఎలా సృష్టిస్తారు?

## నిర్మాణము

ఒక రోజు క్లాసు తరువాత కలతచెందిన ఒక సెమినరీ విద్యార్థి నా వద్దకు రావడం ఇప్పటికీ నాకు జ్ఞాపకముంది. అతడు నావైపు చూచి ఇలా చెప్పాడు. ఇప్పటివరకు చాలా యేండ్లుగా నేను క్రైస్తవునిగా ఉన్నాను, అయితే మీరు ఉపయోగించే కొన్ని పదాలు ఇప్పటికీ నాకు అర్థము కావడం లేదు. ఈ వింత మాటలు మీకు ఎక్కడ దొరుకుతాయి? నేను అతని వైపు చూచి ఇలా చెప్పాను, "నేను ఉపయోగించే చాలా పదాలు నేను సొంతగా రచించినవి కావు. అవి క్రమబద్ధ వేదాంతపండితుల నుండి వచ్చాయి." మరియు, అతడు నావైపు చూచి ఇలా చెప్పాడు, "సరే, వారికి ఈ పదాలు ఎక్కడ నుండి వచ్చాయో చెప్పండి."

సెమినరీలో మనము ఉపయోగించే సాంకేతిక అంత్యప్రత్యయములు ఈ విద్యార్థిని ఇబ్బంది పెట్టెను గనుక అతడు చాలా మంచి ప్రశ్న అడిగాడు. క్రమబద్ధ వేదాంతములోని ఈ ప్రత్యేక శబ్దావళి ఎక్కడి నుండి వచ్చింది?

వాస్తవానికి, క్రమబద్ధతలోని ఈ సాంకేతిక పదాలు అనేక విధాలుగా రూపొందించబడ్డాయి. అవి అభివృద్ధి చేయబడిన కొన్ని ప్రధాన మార్గాలను అన్వేషించడానికి, రెండు దశలను చూద్దాము. మొదటిగా, క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని అనేక సాంకేతిక పదాలు బైబిలు పదాల నుండి వచ్చాయి అను విషయమును చూద్దాము. రెండవదిగా, అనేక ఇతర సాంకేతిక పదాలు బైబిలేతర ఆధారాల నుండి వచ్చాయను విషయమును చూద్దాము. మొదటిగా క్రమబద్ధీకులు తమ ప్రత్యేక పదజాలమును బైబిలు నుండి రూపొందించిన కొన్ని మార్గాలను చూద్దాం.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## బైబిలు పదాలు

వేదాంతపండితులు తమ వేదాంతశాస్త్రములో బైబిలానుసారమైన వ్యక్తీకరణలను ఉపయోగించినప్పుడు చాలామంది క్రైస్తవులు సుఖప్రదముగా ఉంటారు. మన క్రమబద్ధ వేదాంతశాస్త్రము బైబిలు ప్రకారముగానే ఉండాలని మనము ఆశిస్తాము. కాబట్టి, వేదాంతపండితులు బైబిలు భాషలో మాట్లాడితే మరింత సుఖప్రదముగా ఉంటుంది. అయినప్పటికీ కూడా, వేదాంతశాస్త్రములో బైబిలు అంత్యప్రత్యయమును సాంకేతిక పదాలుగా ఉపయోగించడమనేది కనిపించేంత సుళువుగా ఉండదని మనము గ్రహించాలి.

క్రమబద్ధ వేదాంతపండితులు కనీసము మూడు పద్ధతులుగా లేఖనములలో నుండి సాంకేతిక పదాలను రూపొందిస్తారు. మొదటిగా, ఒకే భావనను సూచించు అనేకపదాలలో ఒక పదమును మాత్రమే నొక్కి చెప్తారు; రెండవదిగా, ఒక బైబిలు పదము యొక్క వివిధ భావనలలో ఒకభావనను మాత్రమే నొక్కి చెప్తారు; మరియు మూడవదిగా, బైబిలు పదములకు లేఖనాల్లో ఎన్నడు కనిపించని నూతన అర్థాలను వారు సృష్టిస్తారు. ఈ మూడు పద్ధతులను బహిర్గతము చేయుటలో ఇవి సహాయపడతాయి. కాబట్టి క్రమబద్ధీకులు ఇతర పదాలన్నిటిలో ఒకే పదమును నొక్కి చెప్పే విధానముతో మొదలుపెడదాము.

### ఒక పదమును ఉద్ఘాటించుట

మనము చూచినట్లుగా, బైబిలు రచయితలు ఒకే ఆలోచనను సూచించేడప్పుడు ఒక వ్యక్తీకరణము కంటే ఎక్కువ ఉపయోగిస్తారు. తమ చర్చలకు స్పష్టత తీసుకురావడానికి, క్రమబద్ధీకులు లేఖనములో ఒక భావనను సూచించు అనేక పదాల్లో తరచు ఒక పదమును మాత్రమే సాంకేతిక పదముగా యెంచుకొని, ఈ సాంకేతిక పదమును ప్రత్యేకముగా ఉపయోగిస్తారు.

దీని అర్థము ఏమిటో వివరించడానికి, "పునర్జన్మ" అను సిద్ధాంత ఉదాహరణను చూద్దాము. క్రమబద్ధతలలో, ఒక వ్యక్తికి నూతన ఆత్మీయ జీవమిచ్చు దేవుని కార్యమును సూచించడానికి "పునర్జన్మ" అను పదము ఉపయోగించబడుతుంది. ఒక వ్యక్తి పాపము మరియు మరణము నుండి క్రీస్తులోని నూతన జీవమునకు వచ్చినప్పుడు జరిగే మొదటి మార్పు లేదా పరివర్తనను ఇది సూచిస్తుంది.

లేఖనములోని అనేక పదములు ఈ భావనను గూర్చి మాట్లాడుతాయి. "పునర్జన్మ" అను పదము *పాలింగనేసియ* (παλιγγενεσία) అను గ్రీకు పదము నుండి అనువదించబడింది, మరియు ఇది క్రొత్త నిబంధన గ్రంథములో రెండుమార్లు మాత్రమే కనిపిస్తుంది — ఒకటి మత్తయి 19:28లో, మరొకటి తీతుకు 3:5లో. "పునర్జన్మ" క్రీస్తులో నూతన జీవన ఆరంభమును సూచిస్తున్నట్లుగా కేవలము తీతుకు 3:5లో మాత్రమే ఉపయోగించబడింది. కానీ ఇదే భావన ఇతర పదములలో కూడా వివరించబడింది. ఉదాహరణకు, యోహాను 3:33లో, *గిన్నావ్ అనోతేన్* (γεννάωἄνωθεν) అను గ్రీకు పదసముహము కనిపిస్తుంది, అక్కడ "తిరిగి జన్మించుట" లేదా "పై నుండి జన్మించుట" అని అనువదించబడింది, మరియు 1 పేతురు 1:13లో *అనాగిన్నావ్* (ἀναγεννάω), అను గ్రీకు పదము కనిపిస్తుంది, అది తరచు "తిరిగి జన్మించుట" అని అనువదించబడుతుంది. యాకోబు 1:18లో, *అపొకుయ్యో* (ἀποκυέω) అను పదము ఉపయోగించబడింది, "జన్మనిచ్చుట" లేదా "తెచ్చుట" అని అర్థమిస్తుంది. మరియు ఎఫెసీయులకు 2:10 *క్టిజో* (κτίζω) అను పదమును ఉపయోగిస్తుంది, దాని అర్థం "సృష్టించు." గలతీయులకు 6:15లో, *కైనె క్టీసిస్* (καινὴ κτίσις) లేదా "నూతన సృష్టి" అను పదము ద్వారా పునర్జన్మ అనే భావన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సూచించబడింది, మరియు ఎఫెసీయులకు 4:24లో, *కైనోస్ ఆన్త్రోపోస్* (καινός ἄνθρωπος) లేదా "నవీన పురుషుడు."

అనేక పదాలు అదే భావనను సూచిస్తున్నప్పటికీ, క్రమబద్ధీకులు వాటన్నిటిని "పునర్జన్మ" అను శీర్షికతో సూచిస్తారు. సరళత మరియు స్పష్టత కొరకు ఈ భావనను సూచించే ఇతర అనేక పదాల్లో ఈ ఒక్క బైబిలు పదము మాత్రమే యెంచుకొనబడెను.

## ఒక భావనను ఉద్ఘాటించుట

ఇతర బైబిలు పదాలన్నిటిలో ఒక పదమును మాత్రమే ఉద్ఘాటించుటకు తోడుగా, క్రమబద్ధీకులు ఒక పదము యొక్క అనేక భావనలన్నిటిలో ఒక భావనను ఉద్ఘాటించుట ద్వారా కూడా సాంకేతిక పదాలను సృష్టించారు.

మనము చూచినట్లుగా, లేఖన రచయితలు వివిధ విషయాలను తెలియజేయడానికి ఒకే పదాన్ని తరచు ఉపయోగించేవారు. ఈ పరిస్థితి ద్వారా వచ్చే గందరగోళమును నివారించడానికి క్రమబద్ధీకులు ప్రయత్నించిన మార్గాల్లో ఒకటి ఏమనగా ఒక పదము యొక్క అనేక భావనలలో ఒక భావనను మాత్రమే ఉద్ఘాటించడం.

"నీతిమంతునిగా తీర్చుట" లేదా "నీతిమంతునిగా తీర్చబడుట" అని తరచు అనువదించబడిన *డికాయియో* (δικαιόω) అను పదము క్రొత్త నిబంధన గ్రంథములో వివిధ విధాలుగా ఉపయోగించబడినదని విశ్వాసనీయమైన క్రమబద్ధీకులందరికీ తెలుసు. ఈ పాఠము ఆరంభములో మనము చూచినట్లుగానే, ఇది కనీసము రెండు వేర్వేరు భావనలను సూచిస్తుంది. రోమీయులకు 3:28లో, విశ్వాసము వలననే నీతిమంతులుగా తీర్చబడుచున్నారను మొదటి ప్రకటనను సూచిస్తుంది, అయితే యాకోబు 2:24లో క్రియల ద్వారా విశ్వాసము యొక్క ఆధారమును లేదా నిరూపణను సూచిస్తుంది.

క్రమబద్ధీకులు నీతిమంతునిగా తీర్చబడుట అను పదమును తరచూ ఈ రెండు విధాలుగా ఉపయోగిస్తే ఏమి జరుగుతుందో ఆలోచించండి. "ఒక వ్యక్తి ఎలా నీతిమంతునిగా తీర్చబడును?" అని వారిని అడిగినట్లైతే, "ఒక వ్యక్తి విశ్వాసమువలననే నీతిమంతునిగా తీర్చబడును కానీ క్రియల మూలమున కాదు" అని ఒకరు చెప్పవచ్చు. "ఒక వ్యక్తి కేవలము విశ్వాసమువలననే కాక క్రియల మూలమున నీతిమంతునిగా యెంచబడును" అని మరొకరు చెప్పవచ్చు. ఈ విధమైన వేదాంత సంభాషణ చాలా త్వరగా ఒక గందరగోళంగా మారుతుంది.

*డికాయియో* అను పదము యొక్క అనేక భావనలలో ఒక భావనను మాత్రమే ఉద్ఘాటించుట ద్వారా, అనగా "నీతిమంతునిగా తీర్చబడుట" అను పదమును వేదాంత సాంకేతిక పదముగా మార్చుట ద్వారా ఈ విధమైన గందరగోళము నుండి క్రమబద్ధీకులు తప్పించుకొనవచ్చు. రోమన్ కాథలిక్ సంఘపు అబద్ధ బోధనలకు ప్రతిస్పందనగా, ప్రొటెస్టెంట్లు, నీతిమంతునిగా తీర్చబడుట అను పదము యొక్క అర్థాన్ని "నీతిమంతునిగా ప్రకటించబడుట"గా ఉద్ఘాటించారు. నీతిమంతునిగా తీర్చబడుట అనేది క్రియలు కాకుండా కేవలము విశ్వాసము ద్వారా కృప వలననే జరుగుతుంది. గనుక, సాంప్రదాయ ప్రొటెస్టెంట్లు వినాయింపుగా "నీతిమంతునిగా తీర్చబడుట" అను పదమును ఉపయోగించినప్పుడు, వారి అర్థం ఇదే.

కావున ఇతర భావనలన్నిటిలో ఒక భావనను మాత్రమే ఉద్ఘాటించుట ద్వారా బైబిలులోని వివిధ భావనలుగల పదముల వల్ల కలుగు గందరగోళమును క్రమబద్ధ వేదాంతపండితులు అధిగమించడం



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము చూడొచ్చు. అప్పుడు, ఈ నిర్ణయం సాంకేతిక వేదాంత పదము యొక్క విలువను గూర్చిన వ్యక్తీకరణను ఇస్తుంది.

క్రమబద్ధీకులు, ఒక పదమును లేదా ఒన భావనను ఉద్ఘాటించుటతో పాటుగా, బైబిలు పదములకు నూతన అర్థములను సృష్టించుట ద్వారా బైబిలు భాష నుండి కూడా సాంకేతిక పదాలను రూపొందించారు. మరోమాటలో, వారు బైబిలు ఎన్నడు ఉపయోగించని విధముగా బైబిలు పదాలను ఉపయోగిస్తారు.

## క్రొత్త అర్థాలను సృష్టించుట

సాంకేతిక వేదాంత వ్యక్తీకరణయైన "కృపా నిబంధన" బైబిలు పదాలకు క్రొత్త అర్థాలను సృష్టించుటను గూర్చిన ఒక ప్రఖ్యాతి ఉదాహరణగా ఉంది. ఈ పదసముహము ప్రొటెస్టెంట్ వేదాంతశాస్త్రములో దేవుడు తన ప్రజలతో కలిగిన సంబంధమును గూర్చి వివరించుటకు ఉపయోగించబడెను, కేవలము క్రొత్త నిబంధన గ్రంథములో మాత్రమే కాదుగానీ, బైబిలు చరిత్రయంతటిలో, అనగా (ఆదాము) పాపములో పడిపోయిన సమయము నుండి క్రీస్తు మహిమలో తిరిగివచ్చే వరకు. అది పాపములో పడిపోయిన తరువాత వచ్చిన దైవిక నిబంధనలన్నిటిని, అనగా నోవహు, అబ్రాహాము, మోషే, దావీదు మరియు క్రీస్తుతో దేవుడు చేసిన నిబంధనలన్నిటిని కలిగియున్న విస్తృత భావనగా ఉంది. *వెస్ట్ మినిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్* లోని అధ్యాయము VII, భాగము 3లో కృపా నిబంధనను గూర్చి చెప్పబడిన విధానమును వినండి:

> మానవుడు, తన పతనముతో, క్రియల నిబంధన ద్వారా తన జీవమును స్వయంగా పొందుకోలేకపోయాడు, సాధారణంగా కృపా నిబంధనగా పిలువబడే రెండవ నిబంధనను చేయడానికి దేవుడు ఇష్టపడ్డాడు, ఆ నిబంధనలో యేసుక్రీస్తు ద్వారా పాపులకు ఉచిత జీవము మరియు రక్షణ ఇయ్యబడెను.

గమనించండి, "కృపా నిబంధన" అను అంత్యప్రత్యయము బైబిల్లో అగుపడుతుందని కన్ఫెషన్ చెప్పడములేదు. "నిబంధన" మరియు "కృప" అను పదాలు బైబిలు పదాలే, కానీ ఈ విధమైన సాంకేతిక అర్థముతో ఆ రెండు పదాలు లేఖనములో కలిపి కనబడవు. తత్ఫలితముగా, ఈ నిబంధన అమరిక "*సాధరణంగా* కృపా నిబంధనగా పిలువబడుతుంది" అని కన్ఫెషన్ చెప్తుంది. బైబిలు చరిత్రంతటిలో విశదపరచబడిన తండ్రియైన దేవుడు మరియు కుమారుడైన దేవుని మధ్య సంబంధము సాధారణంగా వేదాంతపండితులచే ఈ విధముగానే పిలువబడుతుంది, కానీ బైబిలు చే పిలువబడదు. క్రమబద్ధ వేదాంతపండితులు బైబిలు వ్యక్తీకరణలను నూతన విధానములుగా ఉపయోగించి ఈ సాంకేతిక అంత్యప్రత్యయమును సృష్టించారు. వాస్తవానికి, "కృపా నిబంధన" అను పదసమూహము ద్వారా వ్యక్తీకరించబడిన భావన, బైబిలు భావనే. బైబిల్లోని దేవుని రక్షణ కార్యములన్నిటికీ ఐక్యత ఉంది, మరియు ఆ ఐక్యతే కృపగలది మరియు నిబంధన అనుసారమైనది. ఈ విస్తృత భావనకు లేఖనములో ఒక పదమనేది లేదు, గనుక క్రమబద్ధ వేదాంతపండితులు ఆ భావనను వ్యక్తీకరించడానికి ఈ సాంకేతిక పదాన్ని సృష్టించారు.

కాబట్టి, వేదాంతపండితులు కనీసము మూడు విధాలుగా బైబిలు భాషను ఉపయోగించి సాంకేతిక అంత్యప్రత్యయమును ఏర్పాటు చేయడం మనం చూడగలము: వారు ఒక భావనను సూచించు అనేక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పదాల్లో ఒక పదమును మాత్రమే ఉద్ఘాటిస్తారు; బైబిల్లోని ఒక పదము యొక్క అనేక భావనలలో ఒక భావనను మాత్రమే ఉద్ఘాటిస్తారు; మరియు బైబిలు పదాలకు క్రొత్త అర్థాలను ఇస్తారు. ఈ పద్ధతుల ద్వారా, క్రమబద్ధ వేదాంతపండితులు క్రైస్తవ విశ్వాసమును గూర్చిన తమ చర్చలకు స్పష్టతను ఇస్తారు.

కమబద్ధ వేదాంతపండితులు బైబిలు భాషను ఉపయోగించి సాంకేతిక పదాలను ఎలా సృష్టిస్తారో ఇప్పటివరకు మనము చూచాము, కాబట్టి క్రమబద్ధ వేదాంతశాస్త్రములో ప్రత్యేక శబ్దావళి రూపొందించబడిన రెండవ ప్రధాన విధానమును ఇప్పుడు చూద్దాము. క్రమబద్ధీకులు లేఖనము వెలుపల నుండి కూడా అంత్యప్రత్యయమును తీసుకుంటారు.

## బైబిలేతర భాష

క్రైస్తవ వేదాంతపండితులు గొప్ప ఆజ్ఞను నెరవేర్చాలంటే, దేవుడు తమను ఉంచిన వివిధ సంస్కృతులలో క్రైస్తవ బోధలను ఎలా సంభాషించాలో నేర్చుకోవాలనే విషయమును మనము ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకోవాలి. అందువలనే సంఘ పితరుల కాలపు వేదాంతపండితులు ఎల్లప్పుడు నవీన ప్లాటో పదాల్లో తమ్మునుతాము వ్యక్తపరచుకొనేవారు, మరియు శాస్త్రీయతత్వ వాదకులు తమ్మునుతాము అరిస్టోటిల్ యొక్క అంత్యప్రత్యయములో వ్యక్తపరచుకొనేవారు. ప్రొటెస్టెంట్ క్రమబద్ధ వేదాంతపండితులు కూడా బైబిలేతర పదాలను అనగా ఆది కాలములోని అంత్యప్రత్యయమును మరియు వారి సమకాలీన సంస్కృతుల నుండి కూడా పదాలను తీసుకొని ఉపయోగించి క్రీస్తు ఆజ్ఞను అనుసరించడం కొనసాగించారు.

క్రమబద్ధ వేదాంతశాస్త్రములో బైబిలేతర పదాలు ఎక్కువగా కనిపిస్తాయి, కానీ మూడు ప్రధాన పద్ధతులను గూర్చి ఆలోచించుట సహాయపడుతుంది. మొదటిగా, క్రమబద్ధీకులు తమకు అందుబాటులో ఉన్నటువంటి సాధారణ అంత్యప్రత్యయమును తీసుకుంటారు. రెండవదిగా, క్రమబద్ధ వేదాంతపండితులు బైబిలేతర తాత్విక మరియు మతపరమైన పదాలకు క్రొత్త అర్థాలను ఇస్తారు. మూడవదిగా, వారు ఎక్కువగా బైబిలేతర అంత్యప్రత్యయమును బైబిలు వ్యక్తీకరణలతో మిళితం చేస్తారు. క్రమబద్ధ వేదాంతపండితులు బైబిలేతర విషయాలను తెలియజేయడానికి ఉపయోగించే సాధారణ మార్గాలను మొదటిగా చూద్దాము.

### సాధరణ అంత్యప్రత్యయము

క్రమబద్ధీకులు లేఖన బోధనలను వివరించునప్పుడు బైబిలేతర అంత్యప్రత్యయమును తీసుకొనే సులభమైన విధానమేదనగా తమ సంస్కృతులలోని సాధరణ శబ్దావళిని అంగీకరించడం. ఇప్పుడు, సంఘ పితరుల కాలములో, ఈ పదాలు మరియు పదసమూహాల సమూహము ఎక్కువగా గ్రీకు భాష నుండి సేకరించబడ్డాయి, ఈ భాష ఆ కాలములో మధ్యధరా ప్రపంచములో క్రైస్తవ పండితుల యొక్క ప్రాథమిక భాషగా ఉండేది. మధ్యయుగ కాలములో, క్రైస్తవ పండితుల యొక్క ప్రథమ భాష ల్యాటిన్ గా మారింది. ఆధునిక కాలములో, క్రైస్తవ్యము గొప్ప ప్రగతిని సాధించిన సంస్కృతులలోని వివిధ భాషల నుండి క్రైస్తవులు అంత్యప్రత్యయమును ఉపయోగించారు.

సాధారణ బైబిలేతర అంత్యప్రత్యయము ఉపయోగించబడిన అనేక ప్రాముఖ్యమైన ఉదాహరణలలో ఒకటి "త్రిత్వము" అను పదము. క్రీ.శ. 180లో అంతియొకయకు చెందిన థెయొఫిలా, దేవత్వములోని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మూడు వ్యక్తిత్వాలను వివరించడానికి ట్రియాస్ (τρίας) అను గ్రీకు పదమును ఉపయోగించినప్పుడు "త్రిత్వము" అను పదము మొట్టమొదటిగా కనిపిస్తుంది. తరువాత ల్యాటిన్ భాషలో ఈ పదము ట్రినిటస్, అనగా "త్రయము" అని అనువాదం చేయబడింది. ఇప్పుడు, త్రిత్వము అనుపదము బైబిల్లో ఎక్కడా కనిపించదు. లేదా ఈ పదము సాంకేతిక, తాత్విక లేదా మతపరమైన వ్యక్తీకరణము కూడా కాదు. మూడు అను పదమును సూచించు సాధారణ పదము నుండి ఈ పదము సృష్టించబడింది. తుదకు, ఈ బైబిలేతర పదము శీర్షికగా అయ్యింది, మరియు ఈ శీర్షిక ద్వారా లేఖనములు దేవునిని గూర్చి కొన్నిసార్లు త్రిత్వముగాను మరికొన్నిసార్లు ఒకే దేవునిగాను వ్యక్తపరచే వాస్తవాన్ని వేదాంతపండితులు తెలియజేశారు. క్రీ.శ. 381లో కాన్స్టాంటినోపుల్ మొదటి సభలో బిషప్ లు దీనిని ఇలా చెప్పారు:

> తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మునికి ఒకే దేవత్వము, శక్తి మరియు పదార్థము ఉన్నాయి, వారు ఒకే గౌరవము మరియు సహ-శాశ్వత సార్వభౌమత్వము కలిగినవారు, అత్యంత పరిపూర్ణ మూర్తిత్రయములో, లేదా ముగ్గురు పరిపూర్ణ పురుషమూర్తులుగా ఉన్నారు.

భూత వర్తమాన కాలములో, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్ముని సంబంధమును గూర్చి సంఘము అనేకమైన అబద్ధ బోధలను ఎదుర్కొంది. సులభంగా చెప్పాలంటే, కొన్ని సమూహాలు తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్ముని యొక్క ఏకత్వమును ఎక్కువగా ఉద్ఘాటించాయి, మరికొన్ని వారి వ్యత్యాసములను ఉద్ఘాటించాయి.

దేవుని యొక్క ఏకత్వము మరియు భిన్నత్వముపైన లేఖన బోధనలన్నిటిని విచారించడానికి, దేవుడు "ముగ్గురు పరిపూర్ణ పురుషమూర్తులు" కాని "ఒకే శక్తి మరియు పదార్థము" గలవారు అని సూచించే బైబిలేతర పదమైన "త్రిత్వము"ను సాంకేతిక పదముగా సాంప్రదాయ క్రైస్తవులు ఉపయోగించారు. ఈ బైబిలేతర పదము యొక్క ఉపయోగము ఈ విషయముపై స్పష్టత తీసుకురావడానికి సహాయపడుతుంది. దేవుడు త్రిత్వమైయున్నాడు.

రెండవదిగా, క్రైస్తవేతర తాత్విక మరియు మతపరమైన చర్చలలో ఉపయోగించబడిన బైబిలేతర అంత్యప్రత్యయమునకు కూడా క్రమబద్ధ వేదాంతపండితులు క్రొత్త అర్థాలను సృష్టిస్తారు. వారు ఈ పదాలను తీసుకొని వాటి అర్థాలను సవరిస్తారు తద్వారా అవి క్రైస్తవ బోధనకు అనుగుణంగా వివరించబడతాయి.

## తాత్విక అంత్యప్రత్యయము

క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని చాలా పదాలు బైబిలేతర మతపరమైన మరియు తాత్విక ఆధారాల నుండి వచ్చాయని ఇవాంజెలికల్ క్రైస్తవులు గ్రహించినప్పుడు వారు అభ్యంతరపెడతారు. కాబట్టి, మనము కొంచెం ఆగి ఒకటి రెండు వివరణలను ఇవ్వాలి. బైబిల్లో లేని పదాలను ఉపయోగించుటవలన వేదాంతపండితులు తప్పుత్రోవపడతారని మనము భయపడడం మంచిదే. వాస్తవానికి, క్రైస్తవ వేదాంతశాస్త్రములో తప్పుడు క్రైస్తవేతర ఆలోచనల ఆక్రమణను మనము ఎల్లప్పుడు జాగ్రత్తగా గమనిస్తుండాలి. అయితే, అదే సమయములో, క్రమబద్ధీకులు లేఖనమును తమ చివరి సర్వశ్రేష్ఠమైన ఆధారముగా పరిగణించినంతవరకూ, బైబిలేతర తాత్విక మరియు మతపరమైన వ్యక్తీకరణలు చాలా సహాయకరముగా ఉంటాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ విధముగా చేసిన ఒక బైబిలు పాత్ర ఉదాహరణ అపొస్తలుల కార్యములు 17లో కనిపిస్తుంది. ఏథెన్సులోని అరేయొపగు వద్ద పౌలు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రసిద్ధి వాక్యభాగం ఇది. ఆయన ఉపన్యాసములోని ఒకచోట, పౌలు గ్రీకు కవీశ్వరులను గూర్చి సానుకూలంగా మాట్లాడాడు. అపొస్తలుల కార్యములు 17:28-29లో ఆయన చెప్పినది వినండి:

> అటువలె, "మనమాయన సంతానమని" మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు. కాబట్టి మనము దేవుని సంతానమైయుండి, మనుష్యుల చమత్కార కల్పనలవలన మల్చబడిన — బంగారమునైనను వెండినైనను రాతినైనను దేవత్వము పోలి యున్నదని తలంపకూడదు (అపొస్తలుల కార్యములు 17:28-29).

"మనమాయన సంతానము" అను వ్యక్తీకరణమును ఇంతకుముందే ఇద్దరు గ్రీకు కవులు వేర్వేరు సమయాల్లో ఉపయోగించారు: క్లేన్తేస్ మరియు అరాటస్. అయితే పౌలు ఈ అన్యమత వ్యక్తీకరణను తనదిగా స్వీకరించి, వచనము 29లో ఇలా చెప్పాడు: "కాబట్టి మనము దేవుని సంతానమైయుండి..." ఇక్కడ క్లేన్తేస్ మరియు అరాటస్ అనువారు బైబిలు దేవునిని కాకుండా వాస్తవానికి గ్రీకు సమూహానికి చెందిన జ్యూస్ అను దేవతను సూచిస్తున్నారు. కానీ ఈ గ్రీకు కవీశ్వరుల అంత్యప్రత్యయమునకు పౌలు ప్రత్యేకమైన క్రైస్తవ అర్థమును ఇచ్చాడు, మరియు మానవాళిని సృజించినది జ్యూస్ కాదు, క్రైస్తవ దేవుడు అని ఉద్ఘాటించాడు.

పౌలు మాదిరిని అనుసరించి, క్రమబద్ధీకులు కూడా క్రైస్తవేతర మతపరమైన మరియు తాత్విక అంత్యప్రత్యయమును స్వీకరించియుంటారు, మరియు బైబిలు భావనలను సూచించునట్లుగా వాటిని పునర్నిర్వచించి ఉపయోగించారు.

ఇది జరిగిన ఒక ప్రాముఖ్యమైనటువంటి సమయమేదనగా, క్రీస్తు సిద్ధాంతము లేదా క్రీస్తుశాస్త్రమును వ్యావర్తనం చేసిన సమయం. క్రీ.శ. 451లో చాల్సిడన్ సభలో క్రీస్తును గూర్చిన వాదనలో సంఘ స్పందనను వినండి. అక్కడ మనము ఇలా చదువుతాము:

> క్రీస్తు నిజముగా దేవుడు మరియు నిజముగా మానవుడైయున్నాడు ... రెండు స్వభావాల్లో గుర్తించదగినవాడు, సందిగ్ధత లేకుండా, మార్పు లేకుండా, విభజన లేకుండా, వేర్పాటు లేకుండా; స్వభావాల వ్యత్యాసము ఏ విధముగా కూడా ఏకత్వములో రద్దుచేయబడదు, కాని ప్రతి స్వభావము యొక్క లక్షణములు సంరక్షించబడి, ఒక వ్యక్తి మరియు పదార్థముగా రూపొందించబడడానికి కలసిపోతాయిగాని, ఇద్దరు వ్యక్తులుగా విడిగా లేదా విభజన చేయబడవు.

ఈ ప్రకటన బైబిలు అంత్యప్రత్యయమునకు భిన్నమైన పదాల్లో క్రీస్తుని వివరిస్తుంది. ఈ సభ బైబిలేతర ఆధారాలపై ఆధారపడి క్రీస్తు స్వభావములను గూర్చి మాట్లాడింది. క్రీస్తు స్వభావాలు ప్రత్యేకమైనవి "గందరగోళం లేకుండా," ఒకటితోనొకటి మార్పుచేయబడకుండా, "మార్పు లేనివి," కానీ అవి క్రీస్తు యొక్క "ఒకే వ్యక్తిలో" విడదీయరానివిగా, "విభజన లేకుండా, వేర్పాటు లేకుండా" ఉన్నాయని సభ వెల్లడిపరచింది. వాస్తవానికి, ఈ సందర్భములో ఉపయోగించినట్లుగా "వ్యక్తి" అను పదము కూడా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

బహుశా ఆ సమయములోని శబ్దావళి నుండి స్వీకరించబడినదే, మరియు ఆ పదము ఒక "వ్యక్తి" యొక్క గుర్తింపుకు చట్టపరమైన పదముగా ఉన్నది.

ఈ సాంకేతిక భాష లేఖనము నుండి రాలేదు కానీ లేఖనమునకు వర్తించునదిగా ఉండినది. క్రీస్తును గూర్చిన సంఘ సిద్ధాంతమును ఖచ్చితముగా మాట్లాడాలంటే ఇది అవసరము.

మూడవదిగా, క్రమబద్ధీకులు సాంకేతిక వేదాంత శబ్దావళిని రూపొందించడానికి బైబిలు మరియు బైబిలేతర పదాలను మిళితము చేస్తారు.

## మిళిత అంత్యప్రత్యయము

ఈ విధమైన మిళితము అనేక రకాలుగా జరుగుతుంది, కొన్ని ఇతరుల కంటే స్పష్టముగా ఉంటాయి, కాని పరిశుద్ధపరచబడుట అను సిద్ధాంతములో ఒక స్పష్టమైన ఉదాహరణ కనిపిస్తుంది. ఈ పాఠములో మనము చూచిన రీతిగానే, పరిశుద్ధపరచబడుట అను పదము క్రొత్త నిబంధన గ్రంథములో అనేక విధాలుగా ఉపయోగించబడింది. బైబిలు నుండి వచ్చు పరిశుద్ధపరచబడుట అను పదమును బైబిలేతర విశేషణములతో మిళితము చేయడానికి పదము యొక్క ఈ ఉపయోగాలు ఒక సందర్భంగా సృష్టించబడ్డాయి. మొదటిగా, 1 కొరింథీయులకు 6:11లో *హగియాజో* (ἁγιάζω) అను క్రియాపదము ఒక వ్యక్తి ఆమె లేదా అతడు క్రీస్తుని మొదటిగా నమ్ముకొనినప్పుడు జరిగే పరివర్తనను సూచిస్తుందని మనము నేర్చుకున్నాము. రెండవదిగా, 1 థెస్సలొనీకయులకు 4:3లో *హగియాజో* అను క్రియా పదము క్రైస్తవులు తమ అనుదిన జీవితములో అనుభవించవలసిన పరిశుద్ధత యొక్క ప్రగతిశీలతను సూచిస్తుందని మనము నేర్చుకున్నాము.

క్రమబద్ధ వేదాంతపండితులు పరిశుద్ధపరచబడుటను గూర్చి అనేక రీతులుగా మాట్లాడుతూ పరిశుద్ధపరచబడుట అను సిద్ధాంతమునకు ఒక స్పష్టతను తీసుకొచ్చారు. ఒక వ్యక్తి మొదటిగా విశ్వసించినప్పుడు జరిగే పరిశుద్ధతను వారు "ఖచ్చితమైన పరిశుద్ధత"గా మాట్లాడుతారు, ఈ విధమైన పరిశుద్ధత అందరికీ ఒకేసారి జరిగిందని, ఒక వ్యక్తిని పరిశుద్ధతలోకి నడిపిస్తుందని, లోకము నుండి ప్రత్యేకించి దేవునికి ప్రతిష్టితము చేస్తుందని సూచించడానికి "ఖచ్చితమైన" అను బైబిలేతర పదమును "పరిశుద్ధత" అను బైబిలు పదముతో మిళితము చేసి ఉపయోగించారు. "ప్రగతిశీల పరిశుద్ధత" అను పదము పరిశుద్ధతలో, లోకములో నుండి ప్రత్యేకించబడు విధానములో మరియు జీవితకాలములో దేవునికి ప్రతిష్ఠితము చేయబడు విధానములో వృద్ధి చెందుతున్న ప్రగతిశీల అనుభవాన్ని సూచిస్తుంది. ఈ సందర్భములో, "పరిశుద్ధపరచబడుట" అను పదము బైబిలు నుండి వస్తుంది, కానీ "ప్రగతిశీల" అనేది బైబిలు వెలుపల నుండి వస్తుంది. మీరు ఊహించినట్లుగా, ఈ సాంకేతిక పదాల కలయిక చాలా సహాయకరంగా ఉంటుంది. కేవలం పరిశుద్ధపరచుటను గూర్చి మాట్లాడుటకంటే, వేదంతపండితుల అర్థాన్ని గ్రహించేందుకు ఈ విధమైనటువంటి లక్షణాలు సహాయపడతాయి. అవి లేఖనములోని "పరిశుద్ధపరచబడుట" అను పదము యొక్క వివిధ ఉపయోగాల మధ్య వ్యత్యాసమును కనుగొనుటలో సహాయపడతాయి.

గనుక క్రమబద్ధ వేదాంతపండితులు సాంకేతిక పదాలను రెండు ప్రధాన పద్ధతులలో రూపొందించడం మనము చూచాము. వారు లేఖనము నుండి తీసుకుంటారు, మరియు బైబిలు వెలుపల నుండి కూడా సేకరిస్తారు. ఈ విధముగా, వేదాంతపండితులు తమ చర్చలను స్పష్టం చేసేందుకు మరియు

క్రమబద్ధ వేదాంతశాస్త్ర నిర్మాణానికి ప్రాథమిక నిర్మాణ విభాగాలను అందించుటకు అంత్యప్రత్యయాలను ఇస్తారు.

క్రమబద్ధ వేదాంతశాస్త్రములో సాంకేతిక పదాల పరముగా ఒక సాధారణ ధోరణిని, మరియు అవి రూపొందించబడిన విధానమును చూచాము, కాబట్టి ఇప్పుడు మూడవ అంశమును చూద్దాము: సాంకేతిక పదాల యొక్క విలువలు మరియు ప్రమాదాలు.

## విలువలు మరియు ప్రమాదాలు

క్రమబద్ధ వేదాంతశాస్త్రములో మనము కనుగొనే ప్రత్యేక పదాలు మరియు పదసమూహాల ద్వారా కలుగు ప్రయోజనాలు మరియు నిష్ప్రయోజనాలు ఏమిటి? ఇప్పటికీ మన పాఠములో, సాంకేతిక పదాల విషయమంతటిని గూర్చి భిన్నమైన ఆలోచనలు మీలో చాలామందికి ఉన్నాయని నేను ఖచ్చితంగా నమ్ముతున్నాను. బహుశా మీలో కొందరు వాటిని గూర్చి వీలనంత నేర్చుకోడానికి సిద్ధంగా ఉండియుంటే, మరికొందరు ఇంత సంక్లిష్టంగా ఉన్నదాని కోసం అంత ప్రయాసపడుట అవసరమా అని ఆలోచనచేస్తుండవచ్చు. సరే, మనము చూడబోతున్నట్లుగా, క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని సాంకేతిక భాష మనకు ఎలా ఉపయోగపడుతుంది అనే దానిని గూర్చి అతిగా అంచనా వేయడం లేదా తక్కువగా అంచనా వేయడం మంచిది కాదు. సాంకేతిక పదాలు అనేక ప్రయోజనాలు మరియు నిష్ప్రయోజనాలను కలిగియుంటాయి గనుక వాటి పట్ల సమతుల్య దృక్పథం భావార్థకముగాను మరియు అభావార్థకముగాను ఉంటుంది.

ఈ విషయమును విశ్లేషించడానికి, క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించుటలోగల మూడు ప్రధాన వనరులకు సంబంధించిన క్రమబద్ధతల ప్రత్యేక శబ్దావళిని చూద్దాము. ఇతర పాఠములలో ప్రత్యేకమైన సాధారణ ప్రత్యక్షత ద్వారా క్రైస్తవులు నేర్చుకోవలసిన మూడు ప్రధాన మార్గాలను దేవుడు ఇచ్చాడని మనము తెలుసుకున్నాము. క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించుటలోగల ఒక ముఖ్య వనరైన లేఖనమును జాగ్రత్తగాను లోతుగాను వివరించుట ద్వారా ప్రత్యేక ప్రత్యక్షతను మనము అర్థం చేసుకుంటాము. దీనికి మించి, ఇతర రెండు వనరుల యెడల శ్రద్ధ చూపుట ద్వారా సాధారణ ప్రత్యక్షత యొక్క ప్రయోజనాన్ని పొందాలని కూడా దేవుడు మనలను పిలచాడు. సమాజంలో పాలుపంపుల ద్వారా, ఇతరుల నుండి ప్రత్యేకముగా క్రైస్తవుల నుండి నేర్చుకోవడం ద్వారా, సాధారణ ప్రత్యక్షత యొక్క ఒక కోణాముపై మనము దృష్టిపెడతాము. క్రైస్తవ జీవనము, మన వ్యక్తిగత పరిశుద్ధలో ప్రగతిశీలతను పొందాలను ఆశతో క్రీస్తు కొరకు మనము జీవించు వ్యక్తిగత అనుభవాలపై దృష్టిపెట్టుట ద్వారా సాధారణ ప్రత్యక్షత యొక్క మరొక కోణము మీద మనము దృష్టిపెడతాము.

ఇవ్వబడిన ఏదొక అంశముపై వనరులు మనకు అందించే సమాచారమును అన్వేషించుటవలన బాధ్యతాయుతమైన క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించడానికి అది మనకు సహాయపడుతుంది. లేఖన వివరణ, సమాజంలో పాలుపంపులు మరియు క్రైస్తవ జీవనమనునవి ఒక విషయముపై సానుకూలంగా ఉన్నాయనుటకు సాక్షులముగా, ఆ విషయమును గూర్చిన మన ఒప్పుకోలు మరియు నిశ్చయత యొక్క స్థాయి సాధారణంగా వృద్ధి చెందాలి. అయితే ఈ సాక్ష్యములు సరళముగా లేనప్పుడు మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తక్కువ విలువగా ఉన్నప్పుడు ఆ విషయమును గూర్చిన మన ఒప్పుకోలు మరియు నిశ్చయత స్థాయి సాధారణంగా తగ్గిపోతుంది. ఈ అత్యంత పరస్పర ఆధారిత వనరులు: లేఖన వివరణ, సమాజములో పాలుపంపులు మరియు క్రైస్తవ జీవనమనునవి క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు లెక్కలేనన్ని విధాలుగా మనకు సహాయపడతాయి.

ఈ వనరులు చాలా ప్రాముఖ్యమైనవి గనుక, క్రమబద్ధతలోని సాంకేతిక పదాల యొక్క విలువలను మరియు ప్రమాదములను, ఒకొక్కదానిని పరిశీలించుదము. మొదటిగా సాంకేతిక పదాలు మరియు క్రైస్తవ జీవనమును చూద్దాము; రెండవదిగా, సమాజములో పాలుపంపులు మరియు సాంకేతిక పదాల సంబంధమును గూర్చి మాట్లాడుదము; మరియు మూడవదిగా, లేఖన వివరణతో వాటి సంబంధమును గూర్చి పరిశీలించుదము. క్రైస్తవ జీవనమను వేదాంత వనరును మొదట చూద్దాము.

## క్రైస్తవ జీవనము

క్రైస్తవ జీవనమనేది వ్యక్తిగత పవిత్రీకరణ ప్రక్రియ అని మునుపటి పాఠము ఆధారంగా జ్ఞాపకము చేసుకొనవచ్చు. ఈ వ్యక్తిగత పవిత్రీకరణ కనీసము మూడు స్థాయిల్లో జరగాలి: భావన, ప్రవర్తన మరియు భావోద్వేగ స్థాయిల్లో. లేదా మనము చెప్పినట్లుగా, పరిశుద్ధపరచుటలో ఆర్థోడాక్సి, ఆర్థోప్రాక్సిస్ మరియు ఆర్థోపాతోస్ యొక్క అభివృద్ధి ఇమిడియున్నది. క్రైస్తవ జీవనము యొక్క ఈ మూడు కోణాలు పరస్పర ఆధారితమైనవి, మరియు ఇవి పరస్పర సహకరపు అల్లికలను ఏర్పాటు చేస్తాయి. సరైన ఆలోచనా విధానము — లేదా ఆర్థోడాక్సి — మన ప్రవర్తనను (ఆర్థోప్రాక్సిస్) మరియు మన భావోద్వేగాలను (ఆర్థోపాతోస్) ప్రభావితం చేస్తుంది. మన ప్రవర్తనలు (ఆర్థోప్రాక్సిస్) విషయాలను మనము అర్థము చేసుకొను విధానమును (ఆర్థోడాక్సి) మరియు భావించు విధానమును (ఆర్థోపాతోస్) ప్రభావితం చేస్తాయి. అంతేకాక, మన భావోద్వేగాలు (లేదా ఆర్థోపాతోస్) మనము ప్రవర్తించే విధానమును (ఆర్థోప్రాక్సిస్) మరియు మనము ఆలోచించే విధానమును (ఆర్థోడాక్సి) ప్రభావితం చేస్తుంది.

ఈ పరస్పరతపై సాంకేతిక పదాలు సంఘర్షించే మర్గాలన్నిటినీ విశ్లేషించడానికి సమయం మనలను అనుమతించదు. కాబట్టి, క్రైస్తవ జీవనమును మెరుగుపరచే మరియు అవరోధించే ఒక మార్గమును మాత్రమే చూద్దాము. క్రీస్తు కొరకైన జీవనమును క్రమబద్ధ వేదాంతశాస్త్రపు ప్రత్యేక పదజాలము సానుకూలంగా మెరుగుపరచే ఒక విధానమును మొదటిగా చూద్దాము.

### మెరుగుపరచుట

క్రైస్తవ జీవనము కొరకు సాంకేతిక పదాలను నేర్చుకోవడంలోని అతి ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి ఏమనగా అవి సంక్లిష్ట బైబిలు బోధనలను సులభంగా గ్రహించే సూచనలుగా ఉపయోగపడతాయి. మొదటిగా, క్రమబద్ధ వేదాంతశాస్త్రములో కనిపించే ప్రత్యేక వ్యక్తీకరణల జాబితా కష్టమైనదిగా ఉండొచ్చు. అవి చాలా ఉంటాయి మరియు అవి జ్ఞాపకముంచుకోడానికి చాలా కష్టంగా కనిపిస్తాయి. కానీ కొద్దికాలానికి, విషయాలను సులభపరచే గొప్ప ప్రయోజనమును సాంకేతిక పదాలు అందజేస్తాయి. సాంకేతిక పదమును సూచించుట ద్వారా క్లిష్టమైన బైబిలు బోధలను మనము జ్ఞాపకం చేసుకొనవచ్చు మరియు వాటిని మన ఆలోచన, ప్రవర్తన మరియు భావోద్వేగాలకు అన్వయించుకోవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

క్రమబద్ధ వేదాంతశాస్త్ర శబ్దావళి యొక్క పరిజ్ఞానం లేని వ్యక్తిని ఒక క్షణంపాటు ఊహించండి. ఒక ఉదాహరణకు, ఇది ఆశ్చర్యకరం అనిపించవచ్చు కాని, "యేసు దేవుడా లేక దేవుని కుమారుడా?" అని నూతన క్రైస్తవులు నన్ను తరచు అడిగేవారు. ప్రజలు ఈ విషయమును గూర్చి ఎందుకు గందరగోళంతో ఉంటారో అర్థం చేసుకోడం అంత కష్టమేమి కాదు. సాంకేతిక పదాల పరిజ్ఞానం లేకుండా బైబిలు చదివినప్పుడు, వారికి అందుబాటులో వారికి ఉపయోగకరముగా ఉండేటటువంటి అంశము ఏదియు ఉండదు. ఒక బైబిలు వాక్యమును చదువుతారు ఆ వాక్యము యేసు దేవుడు అని చెప్తుంది. మరొక వాక్యమును చదువుతారు ఆ వాక్యము ఆయన దేవునికి విధేయుడైన దేవుని కుమారుడు అని చెప్తుంది.

ఈ క్రింది ఆచరణనాత్మకమైన ప్రశ్నలు ఎదురైనప్పుడు క్రైస్తవులు గందరగోళమునకు ఎదురవుతారు అను విషయం ఆశ్చర్యం కలిగించదు: "నేను ఎవరికి ప్రార్థన చేయాలి, యేసుకా లేదా దేవునికా? తండ్రికి ప్రార్థన చేయుమని యేసు చెప్పినప్పుడు, చాలామంది క్రైస్తవులు యేసుని ఎందుకు ప్రార్థిస్తారు?" ఆ విషయంలో, "తండ్రికి ప్రార్థన చేయుమని యేసు చెప్పినప్పుడు, మనము పరిశుద్ధాత్మునికి స్తుతులు ఎందుకు పాడుతున్నాము?"

సాంకేతిక వేదాంత భాషా పరిజ్ఞానం లేనివారు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటే చాలా సమయము తీసుకుంటారు మరియు చాలా ప్రయత్నం చేస్తారు. వారు లెక్కలేనన్ని బైబిలు వాక్యాలు వెదకి వాటిని ఏదొక రకముగా సముచిత అవగాహనలోకి తీసుకురావలసియుంటుంది. ఈ పని చాలా సంక్లిష్టమైనది గనుక చాలామంది క్రొత్త విశ్వాసులు మధ్యలోనే విడచిపెట్టి ఇతరులు ఏమి చేస్తున్నారో దానినే చేస్తారు.

అయితే క్రమబద్ధ వేదాంతశాస్త్ర శబ్దావళి పరిజ్ఞానం ఉన్నటువంటి విశ్వాసులను ఒక క్షణం ఆలోచించండి. "యేసు దేవుడా లేక దేవుని కుమారుడా?" అని వారు ఆలోచన చేస్తే లేక "నేను తండ్రికి ప్రార్థించాలా లేదా కుమారునికి ప్రార్థించాలా లేదా పరిశుద్ధాత్మకు ప్రార్థించాలా?" అని వారు ఆశ్చర్యపడుతుంటే, వారి ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం సులభంగానే ఉంటుంది. వాస్తవానికి, క్రమబద్ధతల సాంకేతిక శబ్దావళి పరిజ్ఞానం ఉన్న క్రైస్తవులు సాధరణంగా ఇటువంటి ప్రశ్నలు అడగరు ఎందుకంటే దానికి జవాబును ఒక సులభమైన సాంకేతిక పదములో ఇచ్చుట సాధ్యమే: త్రిత్వము. ఈ పదము యెడల అవగాహన ఉన్న వ్యక్తికి, ఈ విధమైన అనేక ప్రశ్నలకు సమాధానం వెంటనే ఇవ్వచ్చు, మరియు సహజంగా ఆర్థోడాక్స్ సమాధానమును ఆర్థోప్రాక్సిస్ కు మరియు ఆర్థోపాతోస్ కు అన్వయించవచ్చు. సంక్లిష్ట విషయాలను సరళీకృతం మరియు పునఃపరిశీలన చేయడమనేది క్రైస్తవ జీవనానికి సాంకేతిక పదాలు అందించగల గొప్ప సహాయంగా ఉన్నది.

క్రమబద్ధ వేదాంతశాస్త్రపు ప్రత్యేక శబ్దావళి క్రైస్తవ జీవనమును అనేక విధాలుగా మెరుగుపరచినప్పటికీ, మన పవిత్రీకరణకు అది అవరోధమును కూడా కలిగిస్తుందని మనము తెలుసుకోవాలి.

## అవరోధము

క్రమబద్ధ వేదాంతశాస్త్రపు సాంకేతిక వ్యక్తీకరణల పరిజ్ఞానములో నేను మరియు ఇతరులు ఎదుగుటను నేను గమనించినప్పుడు, ఒక ప్రతికూలత పదే పదే ఎదురైయ్యింది. క్రమబద్ధత శబ్దావళి పరిజ్ఞానం ఆత్మీయ అహంకారమునకు దారితీస్తుంది. ప్రత్యేకంగా ఇది యువ వేదాంత విద్యార్థుల విషయంలో వాస్తవమైయున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సమస్య చాలా సార్లు ఈ విధంగా వస్తుంది. వేదాంత విద్యార్థులు వేదాంతశాస్త్రములోని సాంకేతిక పదాలను నేర్చుకోవడానికి మేధోశక్తిని ఎక్కువగా ఉపయోగిస్తారు మరియు వాటిని ఉపయోగించుట చాలా సౌకర్యంగా ఉన్నట్లు భావిస్తారు. కానీ అదే సమయములో, వేదాంత విద్యనందుకొనని చాలామందికి ఈ రకమైన వివరణలను నేర్చుకోవాలనే ఆసక్తి, సామర్థ్యం, మరియు సమయం ఉండవు. వేదాంత విద్యార్థులు క్రమబద్ధత సాంకేతిక శబ్దావళి పరిజ్ఞానం లేని వారికంటే తమ్మునుతాము ఉన్నతమైనవారిగా భావించడం మొదలుపెడతారు. వారు గర్వముతో నిండిపోతారు గనుక ఎంత ఎక్కువ శబ్దావళి ఉంటె అంత ఎక్కువ పవిత్రీకరణ అని వారు నమ్ముతారు. కానీ ఇది సత్యము కాదు.

మనము చెప్పినట్లుగానే, క్రైస్తవ జీవితములో అభివృద్ధి, వ్యక్తిగత పవిత్రీకరణలో ప్రగతిశీలత అనేవి కేవలము లేఖనములో (లేదా ఆర్థోడాక్సి) మనస్సు పెట్టినంత మాత్రాన రావు. మన విశ్వాసమును క్రియల్లో చూపించుట మరియు సరైన విశ్వాసమును కలిగియుండుట కూడా ప్రాముఖ్యమే. వాస్తవానికి, క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని సాంకేతిక శబ్దావళిని నేర్చుకొనకపోయినప్పటికీ కూడా చాలామంది విశ్వాసులు కృపలో అభివృద్ధి చెందుతుంటారు. ఆ పరిజ్ఞానం లేకుండా కూడా లేఖనాలను మనం అర్థం చేసుకొని అనువర్తించుకోవచ్చు.

సాంకేతిక పదాలను నేర్చుకొని వాటిని కేవలం జ్ఞానపూరితముగా అభ్యసించుటకంటే హింస, బాధ మరియు అనారోగ్యం వంటి జీవిత అనుభవాలనేవి ఒక వ్యక్తి యొక్క పరిశుద్ధతకు మరెక్కువ ప్రగతిశీలతను కలిగిస్తాయి. క్రమబద్ధ వేదాంతశాస్త్రములో కనిపించే ప్రత్యేక పదాలు మరియు పదసమూహాలను తెలుసుకోవడం ఎంత ప్రాముఖ్యమో, ఆత్మీయ అహంకారమును, అనగా ప్రత్యేక సాంకేతిక శబ్దావళిని నేర్చుకొనుటవలననే క్రీస్తులో పరిపక్వత పొందుకున్నామనే భావనను కలుగజేయునట్లుగా వాటిని అనుమతించినట్లైతే అవి మన క్రైస్తవ జీవనమును అవరోధించగలవని తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యమైయున్నది.

క్రైస్తవ జీవనమునకు సాంకేతిక పదాలు తెచ్చు ప్రయోజనాలను మరియు నిష్ప్రయోజనాలను తెలుసుకొనుటతో పాటుగా సమాజములో మన పాలుపంపులను అవి ఎలా ప్రభావితం చేస్తాయో కూడా తెలుసుకోవాలి.

## సమాజములో పాలుపంపులు

క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు సమాజంలో పాలుపంపులు అనునది ప్రధాన వనరుగా ఉన్నది, ఎందుకంటే క్రీస్తు శరీరము మనకు అందించే సహాయముపై దృష్టి పెట్టుటకు ఇది సహాయపడుతుంది. క్రైస్తవ సమాజంలో పాలుపంపుల యొక్క మూడు ప్రాముఖ్యమైన పరిమాణాలను గూర్చి మనము మాట్లాడుకోవచ్చు: క్రైస్తవ వారసత్వం, ప్రస్తుత క్రైస్తవ సమాజము, మరియు వ్యక్తిగత అభిప్రాయము. క్రైస్తవ వారసత్వము అనునది గతములో సంఘములో పరిశుద్ధాత్ముని కార్యము యొక్క సాక్ష్యమును సూచిస్తుంది. ఆయన మన ఆత్మీయ పితరులకు బోధించిన విషయాలను నేర్చుకున్నాము. మన ప్రస్తుత క్రైస్తవ సమాజము అనునది నేటి క్రైస్తవుల సాక్ష్యమును, మన చుట్టూనున్న విశ్వాసులకు పరిశుద్ధాత్ముడు చేయు బోధనను సూచిస్తుంది. మన వ్యక్తిగత అభిప్రాయము అనునది పరిశుద్ధాత్ముడు మనలను నడిపించుచుండగా ఇతరులతో సంభాషించునప్పుడు మనము ఉపయోగించే విషయాలు మరియు అంశాల యెడల మన వ్యక్తిగత ఒప్పుకోలులు మరియు నిర్ణయాల యొక్క సాక్ష్యమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సూచిస్తుంది. వివిధ రకాలుగా సమాజములో ఇతరులతో పాలుపంపులు చేసే ఈ కోణములు, పరస్పర సహకారముగల అల్లికలను కూడా ఏర్పాటుచేస్తాయి. మన వారసత్వం మన ప్రస్తుత సమాజమును మరియు వ్యక్తిగత తీర్పులను తెలియజేస్తుంది. మన ప్రస్తుత సమాజము మన వారసత్వమును మధ్యస్థము చేసి మన వ్యక్తిగత ఆలోచనలను ప్రభావితం చేస్తుంది. మరియు మన వ్యక్తిగత అభిప్రాయములు మన వారసత్వము మరియు ప్రస్తుత సమాజముల ప్రభావములను మధ్యస్థము చేస్తాయి.

మనస్సులో ఈ సంభాషణ యొక్క సామాన్య క్రియశీలతను ఉపయోగించి, సమాజములో పాలుపంపులను క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని ప్రత్యేక శబ్దావళి మెరుగుపరచే మరియు అవరోధించే కొన్ని మార్గాలను మనము అన్వేషించుదాము. సాంకేతిక పదాలు సమాజములో పాలుపంపులను మెరుగుపరచే ఒక ముఖ్యమైన విధానమును మొదటిగా చూద్దాము, రండి.

## మెరుగుపరచుట

సాంకేతిక పదాలు సమాజములో పాలుపంపులను మెరుగుపరచుటకుగల అనేక ప్రాముఖ్యమైన విధానములలో ఒకదానిని క్రోడీకరించి ఒక్క మాటలో చెప్పవచ్చు: అది సంభాషణ. క్రమబద్ధీకులు అభివృద్ధి చేసిన ప్రత్యేక వ్యక్తీకరణలను క్రైస్తవులు తెలుసుకొని, వాటిని ఉపయోగించే సామర్థ్యం కలిగి ఉన్నప్పుడు, ఒకరితోనొకరు మరింత ప్రభావవంతంగా సంభాషించగలుగుతారు.

మరోవైపు, క్రమబద్ధత భాష పరిజ్ఞానం ఉన్నప్పుడు మన క్రైస్తవ వారసత్వంతో మరింత ప్రభావవంతంగా వ్యవహరించే సామర్థ్యం ఉంటుంది. గతములోని అనేక వేదాంత రచనలు, వ్యాఖ్యానాలు, విశ్వాస ప్రమాణాలు, ఒప్పుకోలులు, మరియు ఇతర వేదాంత వ్రాతలు సాంకేతిక పదాలను తరచుగా ఉపయోగించి క్రైస్తవ నమ్మకాలను సంగ్రహపరచేవి. మరియు విలక్షణంగా, విషయాలను వ్యక్తీకరించగల ఈ సాంప్రదాయ పద్ధతుల యెడల క్రమబద్ధ వేదాంతశాస్త్రము లోతైన ఆసక్తిని చూపుతుంది. కాబట్టి, క్రమబద్ధతల యొక్క సాంకేతిక పదాలు గతకాలంలోని క్రైస్తవులతో మనము పాలుపంచుకొనునప్పుడు చాలా సహాయపడతాయి.

ఉదాహరణకు, మీరు ఆగస్టిన్, అక్వినస్, లూథర్ లేదా కెల్విన్ వంటి సంఘు నాయకుల యొక్క బోధలను గూర్చి తెలుసుకోడానికి ఆసక్తిగా ఉన్నట్లయితే, సాంకేతిక పదాల పరిజ్ఞానమును కలిగియుంటే మీరు అద్భుతమైన ప్రయోజనమును పొందగలరు. వాస్తవానికి, ఈ వ్యక్తుల కాలము తరువాత చాలా పదాలు రుపొందించబడ్డాయి, అయినను, సాంకేతిక పదాలు వారి రచనలతో సంబంధమును ఏర్పాటు చేసుకొనే అవకాశమును ఇచ్చాయి గనుక దేవుడు వారికి బోధించిన విషయాల నుండి మనము లబ్దిపొందుకోవచ్చు.

మరో ప్రక్క, మనము మరియు మన చుట్టూనున్నవారు సాధారణ వేదాంత శబ్దావళిని ఉపయోగించినట్లయితే, ప్రస్తుత సమాజములతో మన పాలుపంపులు కూడా బాగా మెరుగుపడుతుంది.

మీరు తరగతి గదిలో లేదా సంఘు సభలో ఉన్నప్పుడు తోటి విశ్వాసులు వేదాంతశాస్త్రమును గూర్చి ఏమి మాట్లాడుకుంటున్నారో జాగ్రత్తగా ఆలకించండి. పాల్గొన్నవారు తాము ఉపయోగించే పదాల అర్థాలకు సమ్మతించినప్పుడు సంభాషణ మంచిగా జరుగుతుందని మనకు వెంటనే స్పష్టమౌతుంది. వారు సమ్మతించనప్పుడు, వారి సంభాషణ అణచివేయబడుతుంది.

"విశ్వాసము మూలముగా నీతిగా యెంచబడుట"ను సూచించడానికి ప్రొటెస్టెంట్లు "నీతిమంతునిగా యెంచబడుట" అను పదమును ఉపయోగించడం మంచిది కాదా? నీతిమంతునిగా యెంచబడుట అను పదమును వివిధ రకాలుగా ఉపయోగించాలంటే వాటిని సంభాషించేడప్పుడు వచ్చే సమస్యలను మీరు ఊహించగలరా? "పరిశుద్ధపరచబడుట"ను గూర్చి మాట్లాడినప్పుడు మనమేమి మాట్లాడుతున్నామో తెలిసే మాట్లాడుచున్నామనేది మంచిది కాదా? "క్రీస్తు అవమానము" మరియు "క్రీస్తు ఘనత"ను గూర్చి మాట్లాడుచున్నప్పుడు వాటి అర్థమును గూర్చి అడగవలసిన అవసరత లేకుండా మాట్లాడడం అనేది సానుకూలం కాదా? మనము ఎంత ఎక్కువ సాంకేతిక పదాల పరిజ్ఞానం కలిగి వాటిని పంచుతామో అంత ప్రభావవంతంగా మనము ఇతరులతో సంభాషించగలము.

క్రమబద్ధతల యొక్క ప్రత్యేక శబ్దావళి సమాజములో మన పాలుపంపుల విషయములో ఈ విధాలుగా మరియు ఇతర విధాలుగా ఉపయోగపడుట వాస్తవమైనప్పటికీ, అది సమాజములో పాలుపంపులను కూడా అవరోధిస్తుంది.

### అవరోధము

క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని అనేక విశేష వ్యక్తీకరణలు ప్రాచీనమైనవి మరియు అవి నేటి సమాజముతో సరిగా సంభాషించలేవు. వాటిల్లో కొన్ని పితరుల కాలములో మరియు మధ్యయుగ కాలములో నుండి వచ్చినవి. మిగిలినవి దాదాపు చాలా శతాబ్దముల క్రితం వచ్చినవి. ఈ సాంకేతిక పదాలు మొదటిగా రూపొందించబడినప్పుడు అవి సంభాషణను సులభతరం చేసేందుకు ఏర్పాటుచేయబడినప్పటికీ, నేడు సంభాషించుటకు అవి చాలా పురాతనమైనవిగా ఉన్నాయి. తత్ఫలితముగా, మనము ఈ పురాతన పదాలను నేర్చుకోవచ్చు కానీ మనచుట్టూనున్న చాలామంది నేర్చుకోరు, గనుక సమాజములో పాలుపంపులకు గొప్ప ఆటంకం కలుగవచ్చు.

మూర్తిత్వ సంగమ సిద్ధాంతమును అనగా క్రీస్తు ఒకే వ్యక్తిత్వములో దైవత్వము మరియు మానవత్వము అను స్వభావముల సంగమమును గూర్చి వివరించునప్పుడు ఇటువంటి సమస్యను నేను తరచు ఎదుర్కొన్నాను. "మూర్తిత్వమునకు అర్థము" ఎంతమందికి తెలుసు? "స్వభావము" మరియు "వ్యక్తిత్వము" అనగా ఏమిటో మనకు తెలుసని మనం అనుకుంటాము, కానీ ఈ పదముల యెడల ప్రాచీన క్రైస్తవులకున్న అర్థమునకు నేటి మన అర్థము భిన్నంగా ఉండొచ్చు.

కాబట్టి, క్రమబద్ధ వేదాంతశాస్త్ర సాంకేతిక పదాల పరిజ్ఞానము కలిగియున్నప్పుడు అవి వాస్తవానికి సమాజములో పాలుపంపులను అవరోధించగలవని గమనించునట్లు మనము జాగ్రత్త వహించాలి.

క్రైస్తవ జీవనము మరియు సమాజములో పాలుపంపులకు సాంకేతిక పదాలు ఎలా సంబంధము కలిగియున్నాయో తెలుసుకున్న పిమ్మట, ఇప్పుడు మనము మూడవ ప్రధాన వేదాంత వనరును చూద్దాము: అది లేఖన వివరణ. క్రమబద్ధతల యొక్క ప్రత్యేక పదాలు మరియు పదసమూహాలు మనము చేయు బైబిలు అనువాదమును ఎలా ప్రభావితం చేస్తాయి?

## లేఖన వివరణ

లేఖన వివరణ అనేది క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించుటకు ప్రధానమైనది ఏలయనగా లేఖనములోని దేవుని ప్రత్యేక ప్రత్యక్షతను చూచుటకు ఇది ద్వారముగా ఉన్నది. లేఖనమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అనువదించుటలో సంఘమును పరిశుద్ధాత్ముడు నడిపించిన మూడు విధానాలను గూర్చి ఆలోచించుటకు ఇది సహాయపడుతుందని మరొక పాఠంలో మనము సూచించాము. ఈ విస్తృత వర్గములను మనము ఈ విధముగా పిలచాము: సాహిత్య విశ్లేషణ, చారిత్రక విశ్లేషణ మరియు అంశ విశ్లేషణ. మొదటిగా, సాహిత్య విశ్లేషణ లేఖనములను ఒక చిత్రముగా చూస్తుంది, అనగా తమ ప్రత్యేక సాహిత్య లక్షణాల ద్వారా అసలు పాఠకులను ప్రభావితం చేయడానికి దైవ ప్రేరణలో మానవ రచయితలచే రూపొందించబడిన ఒక కళాత్మక ప్రదర్శన. రెండవదిగా, చారిత్రక విశ్లేషణ లేఖనములను చరిత్రకు ఒక కిటికీగా చూస్తుంది, అనగా లేఖనములు నిష్కపటముగా నివేదించు పురాతన చారిత్రక సంఘటనలను చూచి నేర్చుకొనే మార్గము. మరియు మూడవదిగా, అంశ విశ్లేషణ లేఖనమును ఒక అద్దముగా చూస్తుంది, అనగా మనకు ఆసక్తికరముగానున్న అంశములను మరియు ప్రశ్నలను సమీక్షించుటకు మార్గముగా ఉన్నది. మనము బైబిలును అనువదించిన ప్రతీసారి, ఏదొక విధముగా ఈ మూడు విశ్లేషణలను ఉపయోగిస్తాము ఎందుకంటే అవి ఒకదానిపై మరొకటి ఆధారపడతాయి. పరస్పర సహకార అల్లికలను కూడా అవి రూపొందిస్తాయి. అయినను, మన అవసరతలు మరియు ఉద్దేశములకు అనుగుణంగా ఏ సమయములోనైనా ఒక విశ్లేషణను ఇతర విశ్లేషణల కంటే ఎక్కువగా ఉద్ఘాటించవచ్చును.

క్రమబద్ధ వేదాంతశాస్త్రము ఇతర వివరణ పద్ధతుల కంటే ఎక్కువగా అంశ విశ్లేషణను ఉపయోగిస్తుంది. క్రమబద్ధీకులు తమకు ఆసక్తికారముగా ఉన్న అంశములు మరియు విషయాలను గూర్చి బైబిలు ఏమి చెప్తుందో కనుగొనడానికి చూస్తారు. మరోమాటలో, క్రమబద్ధీకులు ప్రత్యేక సిద్ధాంతములకు అనుసంధానముగానున్న ప్రశ్నలతో లేఖనములను పరిశీలిస్తారు.

వారు ఈ విధమైనటువంటి ప్రశ్నలను అడుగుతారు, "దేవునిని గూర్చి బైబిలు ఏమి చెప్తుంది?" "మానవాళిని గూర్చి ఏమి చెప్తుంది?" "రక్షణను గూర్చి ఏమి చెప్తుంది?" తమ ప్రశ్నలకు సమాధానములను కనుగొనడానికి వారు లేఖనములను పరీక్షించి ఆ ఆ వాక్యభాగాల్లో సమాచారమును సేకరిస్తారు. ఈ ప్రక్రియలో క్రమబద్ధీకులు ఎదుర్కొనుచున్న గొప్ప సవాళ్లలో ఒకటి ఏమనగా తమ ప్రశ్నలపై వ్యాఖ్యానించు వాక్యభాగములను ఎలా నిర్ణయించుకోవాలి. "ఈ వాక్యభాగము ఈ సిద్ధాంతమును గూర్చి మాట్లాడుతుందా?" "ఆ వాక్యభాగము ఈ అంశము లేదా ఆ అంశమును గూర్చి మాట్లాడుతుందా?" కొన్నిసార్లు ఈ వాక్యభాగమని లేదా ఆ వాక్యభాగము అని స్పష్టమౌతుంది, కానీ చాలాసార్లు స్పష్టమవ్వదు. క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని సాంకేతిక అంత్యప్రత్యయము ఈ ప్రక్రియంతటిలోగల క్లిష్టమైన అంశాలలో ఒకటి.

ఇదెలాగో అర్థం చేసుకోవాలంటే, లేఖనములోని పదాలు మరియు అంశాల మధ్యగల సంబంధాలు సంక్లిష్టమైనవని మనము జ్ఞాపకం చేసుకోవాలి. ఇతర విషయాలతోపాటు, బైబిలులోని అనేక పదాలు ఒకే భావనను సూచిస్తాయి. మరియు ఒక పదము అనేక భావనలను సూచిస్తుంది. ఈ సంబంధములు లేఖనములో ఒకచోట ఒక విధముగా మరొక చోట మరొక విధముగా ఉంటాయి మరియు కొన్నిసార్లు అవి ఆందోళనకరముగా ఉంటాయి. అయితే, విరుద్ధంగా, ఈ విధమైన అస్పష్టతలను నివారించడానికి క్రమబద్ధ వేదాంతపండితులు సాంకేతిక అంత్యప్రత్యయమును అభివృద్ధి చేసారు. కేవలము ఒక వేదాంత భావనను వ్యక్తీకరించుటకు ఉద్దేశించబడి ప్రత్యేకముగా నిర్వచించబడిన పదాలను వారు సృష్టించారు. ఈ కోణంలో, క్రమబద్ధ వేదాంతశాస్త్రములో, పదాలు మరియు భావనల మధ్య పరస్పర సహకారం ఉంటుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇప్పుడు బైబిలులోని క్రమబద్ధ వేదాంతశాస్త్రములో పదాలు మరియు భావనల మధ్యనున్న ఈ వ్యత్యాసము చాలా ముఖ్యమైన పరిశీలనకు దారితీస్తుంది. అంత్యప్రత్యయము స్థాయిలో, క్రమబద్ధీకులు అంత్యప్రత్యయ స్వేచ్ఛను అభ్యసిస్తారు. వారి వేదాంత భావనలను బైబిలు భావనలతో అనుగుణం చేయడానికి ప్రయత్నించరు. బదులుగా, క్రమబద్ధీకులు బైబిలు పదాలను తమ సొంత విధానాల్లో ఉపయోగిస్తారు. వారు బైబిలలేతర పదాలను కూడా ఉపయోగిస్తారు మరియు బైబిలు పదాలను, బైబిలేతర పదాలను మిళితం చేస్తారు.

అయితే అదే సమయములో, భావనల స్థాయిలో, సాంప్రదాయ క్రమబద్ధ వేదాంతపండితులు లేఖనములకు సంభావిత అనుగుణ్యతను ఎల్లప్పుడు అన్వేషిస్తారు. బైబిలు బోధించు ఆలోచనలను అర్థం చేసుకొని వాటిని తమ సొంత అంత్యప్రత్యయములో వివరించడానికి వారు చాలా కష్టపడతారు. క్రమబద్ధీకులు తమ అంత్యప్రత్యయములో స్వేచ్ఛను ఉపయోగించినప్పటికీ, వారు సంభావిత అనుగుణ్యత అను లక్ష్యమును కలిగియుంటారు.

క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని సాంకేతిక పదాలు మన లేఖన వివరణను ఎందుకు మెరుగుపరుస్తాయో మరియు ఎందుకు అవరోధము కలిగిస్తాయో చూడడానికి ఈ ప్రాథమిక వ్యత్యాసం మనకు సహాయపడుతుంది. ఒక్క మాటలో, అంత్యప్రత్యయ స్వేచ్ఛ మరియు సంభావిత అనుగుణ్యత మధ్య వ్యత్యాసములను మనస్సులో పెట్టుకొన్నప్పుడు, ప్రత్యేక అంశముల కొరకు సరైన వాక్యభాగమును ఎన్నుకొనుటలోగల మన సామర్థ్యము మెరుగుపరచబడుతుంది. అయితే దానిని మరచిపోయినప్పుడు, సరైన వాక్యభాగమును ఎక్కుకొనుటలోగల మన సామర్థ్యము అవరోధించబడుతుంది. క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని అంత్యప్రత్యయ స్వేచ్ఛ మరియు సంభావిత అనుగుణ్యత అనేవి లేఖన వివరణలో ఎలా సహాయపడతాయో అర్థం చేసుకొనుటలో ఒక విధానమును మొదటిగా చూద్దాము.

### మెరుగుపరచుట

దురదృష్టవశాత్తూ, అనేక లేఖన అనువాదికులు అతి మితముగా అని వర్ణించబడే విధమును ప్రయోగిస్తుంటారు. ఒక వాక్యభాగము ఒక భావనను గుర్తించే సాంకేతిక పదమును ఉపయోగిస్తేనే ఆ వాక్యభాగము వేదాంత భావనను తెలియజేస్తుందని వారు తప్పుగా ఊహించుకుంటారు. వారి యొక్క ప్రత్యేక వేదాంత పదము, సాధారణంగా క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని సాంకేతిక వ్యక్తీకరణ, వాక్యభాగములో కనిపించకపోతే, వారు ఆ వాక్యభాగమును పరిగణలోకి తీసుకోరు.

నిజానికి, క్రమబద్ధీకులు లేఖనములను వివరిస్తున్నప్పుడు అతిగా నిరోధించేవారిగా ఉండకూడదు కానీ సరిగా ఎంపిక చేసుకొనేవారిగా ఉండాలి. బైబిలు రచయితలు అన్ని విధాలైన పదములతో అంశములను వ్యక్తీకరించారనిన విషయాన్ని వారు జ్ఞాపకముంచుకొన్నప్పుడే వారిలా చేయగలరు. బైబిలు రచయితలు, తమ వ్యక్తీకరణలు క్రమబద్ధ వేదాంతశాస్త్రపు సాంకేతిక పదాలతో సరిపోల్చబడనప్పటికీ కూడా అంశము లేదా భావనపై వ్యాఖ్యానిస్తారు. ఈ కారణముచే, క్రమబద్ధ వేదాంతపండితులు ఒక అంశముపై సమాచారము కొరకు లేఖనము వైపు తిరిగినప్పుడు, కేవలము కొన్ని ప్రత్యేకమైన పదములను చూచుటచే, అతి నిరోధకులుగా ఉండకుండా జాగ్రత్తపడాలి. బదులుగా, వాటితో సంబంధిత భావాలను కలిగియున్న వాక్యభాగములను వారు అన్వేషించాలి.

ఉదాహరణకు, ఈ పాఠంలో, పునర్జన్మను గూర్చిన సిద్ధాంతమును లేదా భావనను నిర్వచించే అనేక పదాలను లేఖనము ఉపయోగిస్తుండడం మనము చూచాము. ఆత్మీయ మరణము నుండి క్రీస్తులో

జీవమునకు నడిపించబడిన వ్యక్తి యొక్క మొదటి మార్పు తిమోతి 3:5లో మాత్రమే "పునర్జన్మ" అని పిలువబడింది. క్రమబద్ధ వేదాంతపండితులు, తమ సాంకేతిక పదము ఏ ఇతర వాక్యభాగాలలో ఉపయోగించబడనందున కేవలము ఈ ఒక్క వాక్యభాగమునకు మాత్రమే పరిమితమైతే, లేఖన వివరణ నుండి ఈ అంశమును గూర్చి వారు ఎక్కువగా నేర్చుకోలేరు. మరణము నుండి క్రీస్తులో జీవమునకు నడిపించు వ్యక్తి యొక్క మొదటి మార్పు అను అంశముపై బైబిలు బోధన కేవలము పునర్జన్మ అను పదమునకు మాతమ్రే పరిమితమవలేదు. "నవీన పురుషుడు," "పై నుండి జన్మించుట," "తిరిగి జన్మించుట," మరియు లెక్కలేనన్ని ఇతర వ్యక్తీకరణలను ఉపయోగించి ఇదే వేదాంత సిద్ధాంతమును గూర్చి లేఖనము మాట్లాడుతుంది. "నవీన పురుషుడు," అను వ్యక్తీకరణలను కలిగియున్న వాక్యభాగాలు ఒక ప్రత్యేక సిద్ధాంత జాబితాగా ఉండవలసిన అవసరం లేదు. లేదా "పై నుండి జన్మించుట" లేదా "తిరిగి జన్మించుట" అను వ్యక్తీకరణము కలిగియున్న వచనాలు ప్రత్యేక జాబితాగా యేర్పడవలసిన అవరసం లేదు. అవన్నియు ఒకే వేదాంత అంశమును గూర్చి మాట్లాడుతున్నాయి. వాస్తవానికి, ఒక ప్రత్యేక పదము లేదా పదసమూహమును ఉపయోగించకుండా కూడా ఈ అంశమును లేదా భావనను గూర్చి మాట్లాడే వాక్యభాగాలు ఉన్నాయి. అంత్యప్రత్యయ స్వేచ్ఛను అభ్యసించి, లేఖనమునకు సంభావిత అనుగుణ్యతను వెదకుటను క్రమబద్ధ వేదాంతపండితులు జ్ఞాపకము చేసుకున్నప్పుడు, వారు వాక్యభాగాలన్నిటి నుండి పునర్జన్మను గూర్చి నేర్చుకుంటారు. అది బైబిల్లో ఎలా వ్యక్తీకరించబడినప్పటికీ కూడా, మొదటి మారుమనస్సును గూర్చి లేఖనములు బోధించే విషయమును పరిశీలించునప్పుడు వారు మరింత సమగ్రత కలిగియుంటారు.

## అవరోధము

క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క అంత్యప్రత్యయ స్వేచ్ఛను మరియు సంభావిత అనుగుణ్యతను మనస్సులో పెట్టుకొనుట వలన మన లేఖన వివరణ మెరుగుపరచబడడం వాస్తవమే, అయితే ఈ వాస్తవమును మరచిపోతే అది మన లేఖన వివరణను అవరోధిస్తుంది. ఇది వాస్తవమని చెప్పుటకు చాలా మార్గాలున్నాయి, కానీ లేఖన వివరణను సాంకేతిక పదాలు అవరోధించగల ఒక మార్గమేదనగా, "అధిక సాధారణీకరణం" అని మనము పిలుచునది.

"అధిక సాధారణీకరణం" అనేది క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని సాంకేతిక పదాల ద్వారా లేఖన వివరణకు పరిచయం చేయబడిన విస్తృతమైన సమస్యల్లో ఒకటి. ఇది చాలాసార్లు ఈ విధముగా జరుగవచ్చు: విద్యార్థులు క్రమబద్ధతలోని అంత్యప్రత్యయములను నేర్చుకొనినప్పుడు మరియు అవి సహాయకరముగా ఉన్నవని గ్రహించినప్పుడు, లేఖనములో వ్యక్తీకరణములు కనిపించిన ప్రతీచోట కూడా తమ సాంకేతిక నిర్వచనాలను చదవడం ఆరంభిస్తారు. ఆ పదము కనిపించిన ప్రతీ వాక్యభాగము అదే వేదాంత భావనను లేదా సిద్ధాంతమును గూర్చి మాట్లాడుతుందని వారు తప్పుగా ఊహించుకుంటారు.

అయితే వేదాంతపండితులు అంత్యప్రత్యయ స్వేచ్ఛను అభ్యసించి, లేఖనమునకు సంభావిత అనుగుణ్యతను చూస్తున్నారు అని మనము జ్ఞాపకము చేసుకొనినప్పుడు, మనము "అధిక సాధారణీకరణము"ను నివారించి సరైన ఎంపికను చేసుకుంటాము. మరోమాటలో, మనస్సులోనున్న సిద్ధాంతమును లేదా అంశమును గూర్చి మాట్లాడే వాక్యభాగాలను ఎన్నుకోడానికి మనము మరింత మెరుగుగా ఉంటాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉదాహరణకు ఈ పాఠంలో “నీతిమంతునిగా తీర్చబడుట” అను పదసమూహమును గూర్చి మనం చూచిన విషయాలను గమనించండి. సాంప్రదాయ ప్రొటెస్టెంట్ క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని “నీతిమంతునిగా తీర్చబడుట” అను పదము, ఒక వ్యక్తి క్రీస్తును విశ్వసించినప్పుడు క్రీస్తు నీతి ఆయనలో ఆపాదించబడినప్పుడు క్రియల మూలముగా గాక విశ్వాసము ద్వారా కలిగే నీతి యొక్క ఆరంభ ప్రకటనను సూచిస్తుంది. ఇప్పుడు, నీతిమంతునిగా తీర్చబడుటను గూర్చిన ఈ సాంకేతిక నిర్వచనము క్రమబద్ధ వేదాంతశాస్త్రములో ప్రాముఖ్యమైనదిగా నున్నది గనుక “నీతిమంతునిగా తీర్చబడుట”, లేదా “*డికయియో*,” అను పదములను కలిగియున్న ప్రతీవచనము అదే సిద్ధాంతమును సూచిస్తుందని అనుకోవడం చాల సులభం. కాబట్టి అనువాదికులు నీతిమంతునిగా తీర్చబడుటను గూర్చిన తమ సాంకేతిక అర్థాలను అటువంటి అర్థమును కలిగిలేని వాక్యభాగాలకు బలవంతముగా వర్తింపజేస్తారు లేదా నీతిమంతునిగా తీర్చబడుటయను సాంప్రదాయ సిద్ధాంతమును సవరించి, తప్పుగా ఎంపిక చేసిన వాక్యభాగాలకు ఉపయోగిస్తారు. యాకోబు 2:24 “నీతిమంతునిగా యెంచబడుట” లేదా *డికయియో* అను పదమును సాంప్రదాయ క్రమబద్ధ వేదాంతశాస్త్రమునకు భిన్నముగా ఉపయోగించుటను మనము చూచాము. దురదృష్టవశాత్తూ, “నీతిమంతునిగా తీర్చబడుట” అను పదము ఈ వాక్యభాగములో కనిపిస్తుంది గనుక క్రమబద్ధ వేదాంతశాస్త్రములో నీతిమంతునిగా తీర్చబడుట అను సిద్ధాంతమును గూర్చి ఇది మాట్లాడుతుందని కొంతమంది వేదాంతపండితులు అనుకుంటారు. తత్ఫలితముగా, నీతిమంతునిగా తీర్చబడుట అను సిద్ధాంతమును లేఖనము యొక్క అనేక ఉపయోగాలతో పొరపాటు పడతారు.

అయితే యాకోబును మనము కేవలము పదాల స్థాయిలో కాకుండా సంభావిత (భావన) స్థాయిలో అర్థం చేసుకోవాలి. “నీతిమంతునిగా తీర్చబడుట” అను పదము ఈ వాక్యభాగము లేదా ఇతర వాక్యభాగములో కనిపించునంత మాత్రమున ఇది క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని నీతిమంతునిగా తీర్చబడుట అను సిద్ధాంతమును గూర్చి మాట్లాడుతుందని కాదు దీని అర్థం.

క్రమబద్ధీకులు అంత్యప్రత్యయ స్వేచ్ఛను అభ్యసించి మరియు కేవలము లేఖనముకు సంభావిత అనుగుణ్యతను చూస్తున్నారు గనుక, లేఖనములోని పదాల యొక్క విభిన్న ఉపయోగాలను సమము చేయకుండ ఉండుటకు జాగ్రత్తపడాలి. అలా చేస్తే మన లేఖన వివరణ బహుగా అవరోధించబడుతుంది.

కాబట్టి, క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని సాంకేతిక పదాలు, మూడు వేదాంత వనరుల ఉపయోగింపును మెరుగుపరుస్తాయి మరియు అవరోధిస్తాయి. క్రైస్తవ జీవనము, సమాజములో పాలుపంపులు మరియు లేఖన వివరణకు సాంకేతిక పదాలు విలువైనవి, కానీ ఈ ప్రధాన వేదాంత వనరులను మనము ఉపయోగించేడప్పుడు మనము నివారించవలసిన ప్రమాదములను కూడా అవి తెలియజేస్తాయి.

## ముగింపు

ఈ పాఠంలో క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని సాంకేతిక పదముల యొక్క అనేక కోణములను మనము వివరించాము. అవి ఏమిటో మరియు క్రమబద్ధ ప్రక్రియంతటిలో ఎలా సరిపోతాయో అనే విషయముపై ఒక ధోరణిని పొందాము. క్రమబద్ధీకులు తమ ప్రత్యేకమైన లేదా సాంకేతిక పదములను ఎలా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రూపొందించుకున్నారో చూచాము. మరియు సాంకేతిక పదములు అందించు కొన్ని విలువలను మరియు ప్రమాదములను చూచాము.

క్రమబద్ధ వేదాంతశాస్త్ర నిర్మాణము అను ఈ శీర్షికను మనము కొనసాగిస్తుండగా, అనేకమార్లు మనము నేర్చుకొనిన సాంకేతిక పదాల యొక్క ఉపయోగమును మనము చూస్తాము. క్రమబద్ధతల ప్రత్యేక పదములను మరియు వాటిని జ్ఞానయుక్తముగా ఉపయోగించు విధానమును నేర్చుకోవడమనేది వేదాంతపండితుడు చేయగలిగిన ఉపయోగకరమైన పనులలో ఒకటి. ఈ విషయాపై స్థిరముగా నాటబడి, దేవునిని గౌరవించి, ఆయన సంఘమును సరిదిద్దగల క్రమబద్ధ వేదాంతశాస్త్రమును మనము నిర్మించగలము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.